TIMES OF VARTHA (18-10-2025)_times of varha main (13-2).qxd 10/18/2025 7:20 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శనివారం, 18 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 79 పేజీలు 08 వెల : 6/-




## స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు..

- ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించిన హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక ఎన్నికలపై రాష్ట్ర అత్యు న్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ చర్చించి చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హైకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యా నించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉ ఒటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర



డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క

4లో..

## రెండు వైపులా యుద్ధానికి మేం సిద్ధం..

- ఆఫ్ఘాన్‌తో ఉద్రిక్తతల వేళ పాక్
- మంత్రి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరు పారేసుకున్నారు. సరిహద్దుల్లో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లతో సరిహద్దు ఉ ద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రక టించారు.ఓ టెలి విజన్ ఛానెల్‌తో ఖవాజా ఆసిఫ్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సరిహద్దు లో ఉద్రిక్తతలు తీవ్ర మయ్యే అవకాశం ఉందా? అని విలేకరు ప్రశ్నించగా అందుకు ఆయన బదు లిస్తూ.. 'ఖచ్చి తంగా.. దాన్ని తోసిపుచ్చలేము. అందుకు బలమైన అవకాశాలు ఉన్నాయి' అం టూ వ్యాఖ్యానించారు. పాక్ విషయంలో ఆఫ్ఘాన్, భారత్ అనుచితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిం చారు. సరిహద్దుల్లో భారత్ డర్టీగేమ్స్ ఆడుతోం



దని వ్యాఖ్యానించారు. రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు.యుద్ధ పరిస్థితులపై ప్రతి స్పందించడానికి ఇప్పటికే వ్యూహాలను రూపొం దించినట్లు ఖవాజా ఆసిఫ్ తెలి పారు.

## ప్రభుత్వ బడుల్లో పాలు, అల్పాహారం

### వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు
### ప్రణాళికలు సిద్ధం చేయండి : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు, అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని కోరారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. తొలి దశలో



ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని చెప్పారు. ఆటస్థలం, అవసరమైన తరగతి గదులతో పాటు మంచి వాతావరణం ఉండేలా పాఠశాలలుం డాలని అన్నారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సరైన సౌకర్యాల్లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని కోరారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని చెప్పారు.



## దాడులు కొనసాగిస్తే.. హమాస్‌పై సైనిక చర్యే

- ట్రంప్ వార్నింగ్

న్యూయార్క్ హమా స్‌కు వార్నింగ్ ఇచ్చారు డోనాల్డ్ ట్రంప్. ఒకవేళ గాజాలో సాధారణ పౌరులను హమాస్ టార్గెట్ చేస్తే, అప్పుడు హమాస్‌పై మిలిటరీ చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. ట్రుత్ సోషల్ అకౌంట్‌లో ట్రంప్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



### డీజీపీ శివధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : బంద్‌ను శాంతియుతంగా జరుపు కోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. బంద్ పేరుతో అవాంఛనీయ ఘటనలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## కమీషన్ల కోసం కొట్లాడుతున్న మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్ర కేబినెట్ దండుపాళ్యం ముఠాలా మా రిపోయిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎద్దేవా చేశా రు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పె డుతున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒ కరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని మంత్రులు వర్గాలుగా విడిపోయారని ఆరోపించారు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆర డజను వర్గాలుగా విడిపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతగా తయారైందని అన్నారు. కేబినెట్ సమావేశంలో ప్రజలకు సంబంధించిన అంశాల గురించి, ప్రజల సమస్యల గురించి మాట్లాడుతారు అనుకున్నామని చెప్పారు. దసరాకు మొండి చేయి చూపారు, దీపావళి కానుకగా ప్రజలకు ఏదైనా తీపి కరుబు చెబుతరేమో అనుకున్నామని...కానీ, తీవ్ర నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో గన్ కల్చర్ వచ్చిందని ఆరోపించారు. వ్యాపారవేత్తలపై తుపాకులు ఎక్కుపెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆక్షేపించారు. కెసిఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంటాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్ ఉద్యోగాల్లో 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించారని, నీళ్లలో, నిధుల వాటా కోసం కొట్లాడారని చెప్పారు. కానీ, ఇప్పుడు మంత్రులు కమీషన్ల కోసం, కాంట్రాక్టుల కోసం, కాంట్రాక్టుల కోసం డిపార్టుమెంట్లే రద్దు చేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక వేత్తలను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను, సినిమా హీరోలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తప్పిదాల వల్ల టిఎస్ఐపాస్ వచ్చిన తర్వాత గత ఎనిమిదేళ్లలో అతి తక్కువ పరిశ్రమలు, పెట్టుబడులు రేవంత్ రెడ్డి హయాంలో వచ్చారని అన్నారు. 2024-25లో కేవలం 2049 పరిశ్రమలు, 50 వేల కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని, ఇది టిఎస్ఐపాస్ ఏర్పడిన తర్వాత అతితక్కువ పెట్టుబుడులు అని పేర్కొన్నారు. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘన కార్యం అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం టిఎస్ఐపాస్ తెచ్చి అనుమతులు సులభతరం చేశామని, రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ వేసి పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.రాష్ట్రంలో పెట్టుబడులు రావాలని వర్షం కురుస్తుంటే కెటిఆర్ స్వయంగా గొడుగుపట్టి ఆహ్వానించారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు వ్యాపారవేత్తలకు తుపాకులు పెడుతున్నారని మండిపడ్డారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
18-10-2025
2

## దర్వాజా ఎత్తే కార్యక్రమంలో ఎంపీడీవో.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గాంధీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెనుగొండ అరుణ ప్రసాదు ఇంటికి దర్వాజా ఎత్తే కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీడీవో శ్రీనివాస రావు , గ్రామ సెక్రెటరీ రవి ప్రసాద్, మాజీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోర్సు వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి రాము, గోగుల శ్రీను మిలటరీ రిటైర్డ్ సైనికులు గునిగంటి వీరస్వామి, రామ్మూర్తి చారి ,బూరుగడ్డ త్రివేందర్, పంచాయతీ కార్మికులు, లబ్ధిదారులు తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నేటి బిసి బంద్‌ను విజయవంతం చేయండి

### బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నరెడ్ల శ్రీనివాస్, వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లకు స్టేకు వ్యతిరేకంగా రేపు జరగబోవు రాష్ట్ర బంద్ లో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వర్గాలు, రవాణా వ్యవస్థలు అత్యవసర సేవలు మినహా వైద్య సేవలు , పెట్రోల్ బంకులు, బ్యాంకర్స్ , కూరగాయల మార్కెట్ వ్యాపారులు ఈ బంద్ లో పాల్గొని, బీసీ ప్రజల ఆకాంక్షలను చాటాలని పిలుపునిచ్చారు. 70 సంవత్సరాల బిసి ప్రజల ఆకాంక్షల మేరకు ఈ రాష్ట్రం లో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను రాష్ట్ర హైకోర్టు స్టే విధించడం అంటే ఈ సమాజంలో ఉన్న మెజార్టీ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగానే భావించడం జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థలో అగ్రవర్ణాల పెత్తనం సమాజం మొత్తంగా ఆవరించి ఉందని, న్యాయ వ్యవస్థ పైన కూడా వారి అగ్రకుల పెత్తనం కొనసాగుతుందని భావిస్తున్నామన్నారు. సమాజంలో మెజార్టీ



ప్రజలైన బీసీలు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తుంటే న్యాయం చేయాల్సిన కోర్టు కూడా మెజారిటీ ప్రజల పక్షాన ఉండకుండా వ్యవస్థలను ఆధిపత్య వర్గాలు తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం జరిగిందని , న్యాయ వ్యవస్థలు అంటే ప్రజలందరికీగౌరవం ఉంటుందని మెజార్టీ ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని కోరారు. రేపు జరగబోయే బంద్ కు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, అన్ని వామపక్ష పార్టీలు, అసంఘటిత కార్మిక సంఘాలు తమ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు బీసీ జేఏసీ పక్షాన బీసీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యక్షంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు కొండయ్య, కొండిల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదే సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అమెరి శెట్టి రాజు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, పల్లె భూమేష్, బీసీ నాయకులు నీలి శ్రీనివాస్, డాక్టర్ రాజు కిరణ్, ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజేశం గౌడ్, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు ముత్తోజు రమేష్ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, బి ఆర్ ఎస్ నాయకులు అంకం నరేష్,బేరా సత్యనారాయణ, బిఆర్ఎస్ బీసీ సీనియర్ నాయకులు బిజెపి నాయకులు గుడారపు కృష్ణమూర్తి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ఎం బి సి నాయకులు వైద్య భాస్కర్, బిఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోట్ట మధుకర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, వివిధ బీసీ సంఘాల జిల్లానాయకులు కర్ణకంటి రవీందర్ కిరణ్, వేముల అశోక్, రాయబారపు కిరణ్, విద్యార్థి సంఘ నాయకులు తోట రాజేష్ చేరాల వంశీ, ఎండి సల్మాన్, పురెళ్ల నితీష్,ఇంతల్ రాథోడ్, జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్,బచ్చలి ప్రవీణ్, నామిని రాజేష్,హరీష్ గౌడ్, ,అఖిల్ లు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాల ముగింపు సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు శుక్రవారం చాట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన చింతకాని మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ శతజయంతి ఉత్సవాలు ముగింపు సమావేశం ఖమ్మం జిల్లాలో జరగటం చాలా అదృష్టం అన్నారు. ఈ సభకు దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు వస్తున్నారని ఈ సభ కు ఊరువాడ తరలిరావాలన్నారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని సభకు వచ్చే విధంగా ఉత్తేజపరచాలన్నారు. కవాతు దళాలను రైతులను మహిళలను రెడ్ షర్ట్ వాలంటీర్లను సభకు చింతకాని మండలం నుంచి భారీగా తరలించాలన్నారు. పార్టీవందేళ్ళ పండగను ప్రతి ఇంటి పండుగగా భావించే విధంగా గ్రామాల్లో వాల్ రైటింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు చింతకాని మండలం నుంచి ఐదు వేల మందికి తగ్గకుండా తరలి వచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు . ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ,కూచిపూడి రవి, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు,మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మార్గం శ్రీను అబ్బూరి మహేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి ఆటల పోటీలకు షైన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక..

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ అన్సర్ పాషా



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి క్రీడా(వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో) సీనియర్స్ అండ్ జూనియర్స్ కేటగిరీ పోటీలలో షైన్ హై స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచి మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు..ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులతో పాటు ఎంపిక అయిన పిల్లలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత జరిగే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకి పాఠశాల పి.ఇ.టి వి.రాజశేఖర్ కి అభినందనలు తెలిపారు.

## మామిళ్ళ రాములమ్మకు తెదేపా నాయకులు ఘన నివాళి.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, మామిళ్ళ నరసింహారావు మాతృమూర్తి మామిళ్ళ రాములమ్మ (91 )శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. రాములమ్మకు ఏడుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు.రాములమ్మ మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మైనేన్ రవికుమార్ తో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ తెదేపా నాయకులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, డిసిఎంఎస్ ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు



చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి "S" అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారం తో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పిసిఎస్ఎపి యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓపిఎంఎస్ యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను ఉపయోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనానికి శంకుస్థాపన.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ భవనం కొరకు 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన పంచాయతీ భవనానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ శాఖ ఏ ఈ రఘు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్,రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు, నాగుల వంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,సిపిఎం గ్రామ కార్యదర్శి బండి నరేష్, గంధం వెంకటరత్నం, గంట నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోబిసి బిల్లు రిజర్వేషన్ 42% శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము,సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, గడ్డం కోటేశ్వరావు, రౌతు అప్పారావు,గడ్డం రమణ, నక్కన బోయిన శాంతారావు, లింగం కోటి, మడుపల్లి కిరణ్ బాబు, కిలారి కిరణ్, జల్లేపల్లి పుల్లయ్య గారు లింగం ప్రభాకర్ గారు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నికలిసిన లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లో ఆయన నివాసంలో నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్య క్రమాలు ,ప్రజా సంక్షేమ పథ కాలపై ప్రజలలో వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలపై చర్చించారు.

## మండలం లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు కోమట్ల గూడెం గ్రామంలో లక్ష్మారెడ్డి పరామర్శించటం జరిగింది .పొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు వెంకటేశ్వరరావు మనములు పంచ కట్టుడు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకటరామయ్య ,గురజాల హనుమంతరావు, వంకాయలపాటి వెంకన్న లచ్చయ్య, పొనుగోటి రత్నాకర్ రావు , స్వామినేని అప్పారావు, గడ్డం శ్రీనివాసరావు ,చాట్ల భగవాన్, పాపిని రంగారావు, వేముల నర్సయ్య ,టిఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బీసీ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు

**ఆటో యూనియన్ జేఏసీ**

**ఉమ్మడి కార్యాచరణ కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 18 తలపెట్టిన బీసీ బంద్ "బంద్ ఫర్ జస్టిస్" కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆటో యూనియన్ జేఏసీ అన్ని ఏరియాల ఆటో సంఘాల ఉమ్మడి కార్యాచరణ కమిటీ నాయకులు ఆటో జేఏసీ నాయకులు కటారి రాములు దుబ్బాక గంగన్న, కే కిషన్, సయ్యద్ ఇర్ఫాన్, బాలాజీ, నారాయణ తదితరులు తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వం ఇవ్వదల్చిన 42 శాతం రిజర్వేషన్లను కొందరు అగ్రవర్ణాల వారు కోర్టులో కేసి వేసి నిలిపివేయడంతో ఈనెల రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన బీసీ రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ బంద్ ""బంద్ ఫర్ జస్టిస్" కు పిలుపునిచ్చిన నేపథ్యంలో నిజామాబాదులోని అన్ని ఏరియాలో ఆటో యూనియన్ సంఘాల జేఏసీ కమిటీ సభ్యులను రాజ రాజేంద్ర చౌరస్తాలో కలిసి వారి సహకారం కోరారు. ఆటో రిక్షాలు నడుపుతూ బ్రతికేది దాదాపు బడుగు బలహీన మరియు మైనార్టీ వర్గాల ప్రజలే అని వారి జీవితాలు బాగుపడాలన్న బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ రావాలని అందులో ముందడుగుగా స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వస్తే అందరి జీవితాలు బాగు పడతాయని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నాడు. ఈ పోరాటం న్యాయ పోరాటమని, దీనికి అన్ని వర్గాల సహకారాలు స్వచ్ఛందంగా రావడం చాలా సంతోషకరమని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్ల్ అధ్యక్షుడు నరాల సుధాకర్ తో పాటు బుస్స ఆంజనేయులు, పోల్కం గంగా కిషన్, దర్శనం దేవేందర్, కరిపె రవీందర్, మాడవేడి వినోద్, శ్రీలత, చంద్రకాంత్, బాలన్న, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన హెచ్ఆర్డి జిఎం వెంకటరమణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి మానవ వనరుల జనరల్ మేనేజర్ వెంకటరమణారెడ్డి శుక్రవారం ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం కార్యాలయంలో అక్టోబర్ 31న పదవీ విరమణ పొందుతున్న వెంకట రమణారెడ్డిని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణా రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణిలో మానవ వనరుల అభివృద్ధికి వెంకటరమణా రెడ్డి ఎంతగానో కృషి చేశారని, సింగరేణిలో వివిధ హొదాలో పనిచేసి, సంస్థ పురోగతికి కృషి చేశారని తెలిపారు. సింగరేణిలో పని చేసిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు, ఉద్యోగులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి, నూతన సాంకేతిక విధానాన్ని వారికి శిక్షణ తరగతుల్లో నేర్పించి, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడానికి ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు.

## బిసి బందుకు సంపూర్ణ మద్దతు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పాటిగల్లి వినాయక నగర్ మున్నూరు కాపు సంఘం వారు బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సంఘీభావం ప్రకటించింది.అధ్యక్షుడు సూధం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మెట్టు సుదర్శన్,కోశాధికారి చింతకాయల రాజు,ఉపాధ్యక్షులు పడాల భూమన్న,ముత్యాల చిరంజీవి జాయింట్ సెక్రటరీలు ముత్యాల రవీందర్,నేటి కుంట రాజేందర్,ఆకుల నరసయ్య,పంగెర శ్రీనివాస్ డైరెక్టర్స్ గుత్పె సాయిలు,కత్తి అనిల్ కుమార్, ప్రచార అధ్యక్షులు కొత్త పెద్ద గంగారం,ప్రచార కార్యదర్శి బెజుగం రాజు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి బలవన్మరణం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల పరిదిలో ఇంటర్ విద్యార్థి బలవన్మరణ చేసుకున్న ఘటన వెలుగు చూసింది. స్థానికులు, మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలావు న్నాయి. 16 సంవత్సరాల డి.వెంకట్ అనే విద్యార్థి, డిచ్పల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువు తున్నాడు తను చదువులో వెనుకబడి ఉన్నానని మనస్థాపం చెంది చికిలి గ్రామ శివారులో చెట్టుకు ఉ రివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని,కుటుంబ సభ్యులపిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## బీసీ లు తలపెట్టిన రాష్ట్ర బందుకు మాల సంఘాల మద్దతు

**బందును విజయవంతం చేయాలని పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీన బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ బంద్‌కు మద్దతు కోరుతూ హైదరాబాద్‌లో బీసీ సంఘాల జేఏసి వైస్ చెర్మన్ వి. ఆర్. నారగోని, వర్కింగ్ చెర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితర బీసీ నాయకులు మాల మహానాడు నేతలను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాల సంఘాల నాయకులు ఈ నెల 18న రాష్ట్ర బందుకు మద్దతు తెలియజేశారు. బీసీ సంఘాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందిస్తామని మాల సంఘాల నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర బందులో మాలలు అంతా కలిసి పాల్గొని విజయవం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, చీఫ్ కో ఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, గౌరవ చైర్మన్ చెరకు రాంచందర్ ఆదేశాల మేరకు నిజామాబాదు జిల్లా మాల మహానాడు కూడా బి. సి. లకు పూర్తి మద్దత్తు తెలిపారు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గైని గంగారాం, జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, రూరల్ మండలం అధ్యక్షులు బేగరి శోభన్, దండు అనిల్, మారుతీ, యువజన నాయకులు ప్రశాంత్, సుభాష్, మహిళా నాయకులు మంజుల, ఈశ్వారి రాజమణి, భూలక్ష్మి, లావణ్య, పద్మ,తదితరులు పాల్గొని మద్దత్తు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గల సర్వేనెంబర్ 364లో ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమి ని గుర్తించి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) వడ్లూరి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గతంలో ఇదే అంశంపై మండల తహశీల్దార్ కు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని, ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేసి, లక్షల రూపాయలు ఆర్జిస్తున్నప్పటికీ మండల తహశీల్దార్ కు చీమకుట్టినట్టు సైతం లేదని ఆరోపించారు. జాతీయ రహదారిని అనుకొని ఉన్న ఎన్ కన్వెన్షన్ ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణమా లేదా సక్రమ నిర్మాణమా తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరగాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన మీదట వారికి రసీదులు అందించాలని, సదరు రైతు వివరాలు క్రాప్ బుకింగ్ డేటాలో నమోదై ఉన్నాయా అని పరిశీలించుకోవాలని సూచించారు. మోస్రా, చందూర్, వర్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉ ంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో అన్ని వివరాలు సక్రమంగా రాయాలని, ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉ ండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్, అన్ లోడింగ్ లో జాప్యం జరగకుండా సరిపడా హమాలీలను నియమించుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన మేర టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పంపాలన్నారు. లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 300 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని అన్నారు. మొక్కజొన్న పంట సాగు చేసిన ప్రాంతాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, సహకార శాఖ అధికారి అంబర్ సింగ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ నగర కమిటీ నుంచి కటారి రాములు,పిట్ల నరేష్ బహిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సిపిఎం పార్టీ నగర కమిటీ నుంచి కటారి రాములు, పిట్ల నరేష్ ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు సిపిఎం నగర కార్యదర్శి బెజ్గం సుజాత తెలిపారు. వారు పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడటం జరిగిందని, సిపిఎం పార్టీలో క్రమశిక్షణగా, పార్టీ నిబంధనకు అనుగుణంగా ఉండే వారిని మాత్రమే కొనసాగిస్తాం అన్నారు. వారు క్రమశిక్షణను ఉల్లంఘించి నిబద్ధతకు వ్యతిరేకంగా వ్యవహరించినందున వారిని పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని, సిపిఎం పార్టీ నగర కమిటీ నుంచి, సాధారణ సభ్యత్వం నుంచి బహిష్కరిస్తూ ఇకపై సిపిఎం పార్టీకి వారికి ఎలాంటి సంబంధం ఉండదని సిపిఎం నగర కార్యదర్శి బెజ్గం సుజాత తెలిపారు. ఈ సమావేశంలో నగర నాయకులు నల్వాల నరసయ్య, బొప్పని అనసూయ, అడివాల అనిత, సిరిప లింగం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు సర్వత్ర మద్దతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బీసీ బంద్ కు మద్దతుగా శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల అన్ని యూనియన్లు, జర్నలిస్టులు పూర్తి మద్దతును తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్రం బీసీ బంద్ కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీలకు ఎన్నో సంవత్సరాల నుంచి అన్యాయం జరుగుతుందని, బీసీ లకు న్యాయం చేయుటకు నేటికైనా బీసీ లందరికీ 42% రిజర్వేషన్ కల్పించుటకు పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు అన్ని కుల సంఘాలు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, పాటీగల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు కూడా శనివారం నిర్వహించే బంద్ కార్యక్రమానికి పూర్తి మద్దతును తెలిపారు. తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోరాటం ప్రారంభం మాత్రమే అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం అయ్యేంతవరకు ఉద్యమంల కొనసాగుతూనే ఉంటుందని, అందుకు బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా అయితే ఊవ్వేతునా కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో, అదేవిధంగా బీసీల రిజర్వేషన్ 42 శాతం అయ్యే అంతవరకు బిసి ఉద్యమం అంతవరకు కొనసాగుతూనే ఉంటుందని బీసీ నాయకులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పోతనకల్ లక్ష్మీనారాయణ, నరసయ్య, రాష్ట్ర ఆర్య క్షత్రియ వైస్ ప్రెసిడెంట్ అంబదాసరావు, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆదె ప్రవీణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ సెక్రటరీ బైర శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మండే మోహన్, సీనియర్ జర్నలిస్టులు జమాల్పూర్ గణేష్, పాకాల నర్సింలు, గంగాదాస్, రాజేష్, పంచారెడ్డి శ్రీకాంత్, రజినిష్, గంగారెడ్డి, సతీష్ గౌడ్, నరసయ్యచారి, వెంకటేష్, రామచంద్ర రెడ్డి, సంగీత, శంకర్, వినోద్ కుమార్, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో పలువురు నాయకుల చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత**




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ జాగృతిలో వివిధ పార్టీల నాయకులు చేరారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఉప్పల్, నాంపల్లి, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన నాయకులకు అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. జాగృతి నాయకులు గోపు సదానందం, పడాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శర్మన్, సురేశ్ రామారావు, సతీశ్, అనిల్, రాజు, బాలకృష్ణ, కృష్ణా నాయక్, రాములు తదితరులు జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు పాల్గొన్నారు. గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర వైద్య సేవలందిస్తూన్న గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ హుస్సేన్, నాయకులు నర్సింహా ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు గ్రామీణ వైద్యులు కల్వకుంట్ల కవితను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మందికి పైగా గ్రామీణ వైద్యులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రథమ చికిత్సలు మాత్రమే చేస్తున్నామని తెలిపారు. అయినా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, అధికారులు తరచూ తమ హెల్త్ సెంటర్లపై దాడులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. కల్వకుంట్ల కవిత స్పందిస్తూ గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయొద్దని, వారి సేవలకు తగిన గుర్తింపునివ్వాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
18-10-2025


## తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో

# విద్యుత్ శాఖ కీలక పాత్ర

### డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం



తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. లిడిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్ది మంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదో న్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతనంగా ఒక చోట 400 కేవి సబ్ స్టేషన్, రఘునాథ పాలెం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల సమీపంలో మెడికల్ కాలేజీ, స్టేడియం రాబోతున్నాయని, అక్కడ 33/11 కేవి ఇండోర్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రతి యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా అవసరం ఉన్న చోట్ల సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ అంతరాయం వస్తున్నాయని, అక్కడ బస్టాండ్, ఎన్.ఎస్.పి. భూమి ఉందని, అక్కడ ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్స్ వేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పవర్ ఇన్ ఫ్రా సంబంధించి భూ కేటాయింపులు సత్వరమే జరిగేలా ప్రాధాన్యతతో పని చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు, ఏ.డీ.ఇ. లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్ కు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఐక్యవేదిక నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించగా, అక్టోబర్ 17న సుప్రీంకోర్టులో సైతం రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ పిటిషన్ ను కొట్టివేయడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో 56 శాతంగా ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి,ఈ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, బిసి సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జి రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, చుంచు పోషన్న, మంచాల రామయ్య, కోట భూమయ్య, సుద్ధం బ్రహ్మచారి, చుక్క రాజయ్య, జి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఏపీలో జర్నలిస్టులపై నమోదు చేసిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

### టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఎడిటర్ తో పాటు జర్నలిస్టులపై ఏపీ ప్రభుత్వం నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్ రెడ్డి లు డిమాండ్ చేశారు. నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేగ సత్యం, పింగళి సంపత్ రెడ్డి లు మాట్లాడుతూ, మద్యం వార్తలపై ఏపీ ప్రభుత్వం గత నాలుగు రోజులుగా సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డికి పలుమార్లు నోటీసులు ఇవ్వడం, ఏపీ ప్రభుత్వ అరాచక పాలన, దమనకాండకు నిదర్శనమని తెలిపారు. సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వం కుట్ర సరైనది కాదని, మీడియా గొంతునొక్కడం చూస్తుంటే పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిగా అభిప్రాయపడ్డారు. వెంటనే జర్నలిస్టులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ప్రజా సంఘాలు, జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఆకుల రాజు, జర్నలిస్టులు సురేష్ చౌదరి, శ్రీనివాస్, వంశీకృష్ణ, కాచం సతీష్, రవిరాజు, ఉదయ్, కలవల శ్రీనివాస్, దేవరాజ్, రాయలింగు, భూపతి రవి, నరేష్, పురెళ్ళ లక్ష్మణ్, యెర్రం ప్రభాకర్, శ్రీధర్, ప్రజాసంఘాల నాయకులు దేవి పోచం, గుమ్ముల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, రాష్ట్ర గవర్నర్ కు, రాష్ట్రపతికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పంపించి ఆరు నెలలు గడుస్తున్న బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని పలు వామపక్ష సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పాటు చార్వక ట్రస్ట్ హాల్లో సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఆర్పిపి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తదితర వామపక్ష పార్టీలు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వామపక్ష నేతలు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లు వస్తే ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారనే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకొని నీచ రాజకీయాలు చేస్తుందని, ఒకవైపు అడ్డుకొని మరోవైపు బిజెపి బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ కు మద్దతు ఇవ్వడాన్ని చూస్తుంటే దయ్యాలే వేదాలు వల్లించినట్లు ఉందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేయకుండా, మద్దతు ఇచ్చిన పార్టీలను, సంఘాలను కలుపుకొని కేంద్రం మెడలు వంచే విధంగా పోరాటం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష నేతలు సంకె రవి, లాల్ కుమార్, కామిల్ల జయరావు, జాడి దేవరావ్, గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, పాయిరాల రాములు, మల్లన్న, తిరుపతిరెడ్డి, తాడూరి పోషన్న లు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతి పత్రం

### బీసీ బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, అనంతరం మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సారంగం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు జస్టిస్ పై జరిగిన దాడి వెనుకున్న శక్తులను గుర్తించి, వారికి సైతం శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ఇందుకోసం సుప్రీంకోర్టు ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ మీద వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి తన పాదరక్షలతో దాడికి పాల్పడ్డాడని , చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి అనాగిరకమైనదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిగా విరుద్ధమని, ఈ దాడి రాజ్యాంగం మీద జరిగిన దాడి అని తెలిపారు. ఈ దాడి భారతదేశ పౌరులందరిని దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ దాడితో పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన బిఆర్ గవాయ్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని, అందుకే అహంకార పూర్తిగా ఈ దాడికి తెగబడ్డారని విమర్శించారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పద్మశ్రీ మందసి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు అక్టోబర్ 18న ఇచ్చిన తెలంగాణ బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిలుమల రాజ్ కుమార్, వీహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సప్పిడి శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ కృషితో కాళేశ్వరం ముంపు బాధితులకు న్యాయం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి వివేక్

### కోటపల్లి మండలానికి చెందిన రైతులకు 10 కోట్ల పరిహారం మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కృషితో కాళేశ్వరం ముంపు బాధితులకు న్యాయం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ కారణంగా నష్టపోయిన రైతులు, గ్రామాల కోసం సంవత్సరాలుగా పోరాడిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ మరోసారి తన హామీని నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలానికి చెందిన రైతులకు 10 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు బాధితులకు నిజమైన న్యాయం చేసింది. డిసెంబర్ 18 తర్వాత మొదటి విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ కానుంది. ఈసందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## బీసీ బంద్ లో భాగస్వామ్యం అవుతాం

### 18న జరిగే బీసీ బందుకు తెలంగాణ ఎంఆర్పిఎస్ సంపూర్ణ మద్దతు

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి గని శంకర్..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బీసీల 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ లో పెట్టాలి. అని డిమాండ్ చేస్తూ తెలంగాణలో ఈనెల 18న బంద్ కుపూర్తి మద్దతు తెలుపునట్ల అలాగే బంద్ లో బాగా సామ్యం అవుతామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పొట్టి గని లక్ష్మణ్, నడి పోల్ల రామస్వామి, డప్పు రవి, కే ,చంద్రం, ఎల్లయ్య, సిద్ధ రాములు, బసవరాజు సారయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు



## సమాజాన్ని నిర్మాణంలో ప్రతి పౌరుడు ముందుండాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడు ముందుండాలనీ తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతె తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ దారిద్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి పాత్ర అత్యంత కీలకమైనదని తెలిపారు. ఒక సమాజం మొత్తంగా అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడిగా మనం చైతన్యవంతంగా వ్యవహరించాలన్నారు. సమాజంలో పేదలు, బలహీన వర్గాల ప్రజల పరిస్థితుల పట్ల సానుభూతి కలిగి ఉండాలనీ, తప్పుడు భావోద్వేగాల (కుల, వర్గ, మత వివక్ష) దృష్టితో కాకుండా మానవతా దృష్టితో చూడాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి తెలియజెప్పడం, వాటికి దరఖాస్తు చేయడంలో సహాయం చేయడం వంటివి చేయాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు, ఉపకారాలు గురించి తెలియజెప్పాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. న్యాయంగా ఆదాయం చూపించడం, పన్నులు చెల్లించడంతో ప్రభుత్వానికి పథకాలకు నిధులు అందుతాయన్నారు. అవినీతి లేని వ్యవహారాలను ప్రతి పౌరుడు ప్రోత్సహించాలని తెలిపారు. బాల కార్మికత్వం, వేతన దోపిడీ లాంటి అంశాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడంలో ముందుండాలనీ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సరైనవేనా, ప్రజల వద్దకు చేరుతున్నాయా అనే విషయంలో పౌరుడు శ్రద్ధగా ఉండి, ఉత్తమ పాలనకు తోడ్పాటును ప్రతి పౌరుడు అందించినప్పుడు మాత్రమే సమాజంలో కొంతమేరకు దారిద్ర్యం తగ్గుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీబీఎస్ఎస్ నాయకులు కలవల సతీష్ కుమార్, బచ్చలి రాములు, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (18-10-2025)_times of varha main (13-2).qxd 10/18/2025 7:21 AM Page 5



## ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు

### ప్రజలు శాంతి మార్గంలో పయనించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




ప్రజలందరూ ఐక్యతతో శాంతి మార్గంలో పయనించాలని, ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపట్టడం జరిగిందని బెల్లంపల్లి కల్వరి పాస్టర్ ప్రవీణ్ తెలిపారు. జిల్లాలోని సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరి మినిస్ట్రీస్ కు చెందిన పాస్టర్ ప్రవీణ్ చేపట్టిన 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు సభ గురువారం అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ దీక్షల ముగింపు సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రజల తోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు, క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. ఉపవాస దీక్షను ముగించిన అనంతరం పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ముందుగా లక్షలాదిగా తరలివచ్చిన క్రైస్తవులను, ప్రజలను ఆశీర్వదించారు. దేశశాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం సిస్టర్ షారోన్ మాట్లాడుతూ, దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమే అని తెలిపారు. ఎలాంటి విద్వేషాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, మంచి మార్గాలే మనుషుల మనుగడకు పునాది అని తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటమే బలమని, దీనికోసం అందరూ ఐక్యంగా ఉంటూ పరులకు సేవ చేయాలన్నారు. ఈ ముగింపు సభకు జనాలు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంగతులు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బిజెపి కుట్రలు బిజెపి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



దురహంకార, అగ్రకుల పక్షపాతి బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని, దీనిని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాలు అక్టోబర్ 18న ఇచ్చిన బీసీ బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లాలోని తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గతంలో నేషనల్ ఫ్రెండ్ ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్లపై వేసిన మండల కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. బీసీ గుర్తింపును తిరస్కరించడం, కుల ఆధారిత రిజర్వేషన్లు వ్యతిరేకించడం లాంటి సంఘ పరివార్ ఆదేశాలను బిజెపి తూచా తప్పకుండా పాటిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పై బిజెపి ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ను గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు సహకరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ శ్రేణులు బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిం చడానికి శుక్రవారం ముందస్తు దీపావళి పండుగ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు ముగ్గులు వేసి, దీపాలను అలంకరణ చేసి, లక్ష్మీ దేవత కు పూజలు చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, దీపావళి టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దీపావళి పండగ ప్రాముఖ్యత ను విద్యార్థుల కు తెలియజేస్తూ, నరకాసురుడు వధించబడిన సందర్భంగా ఆనందంతో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. చీకటిని పారద్రోలడానికి దీపాలు వెలిగిస్తారని,బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. లక్ష్మీ దేవిని పూజించి, ఇంటిని, ముఖ్యంగా ప్రవేశ ద్వారాలను రంగురంగుల ముగ్గులు, దీపాలతో అలంకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకుశ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి నూకల.సునీతా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా డిసిసి అధ్యక్షుల ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

బూతుస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలోనే డిసిసి అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా చేస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఏఐసిసి అబ్జర్వర్ నరేష్ కుమా,ర్ పిసిసి ఆర్గనైజర్లు పులి అనిల్ కుమార్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, అడవుల జ్యోతి లు తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి (డిసిసి) కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ ,బడుగు బలహీన వర్గాలను పరిశీలనలోకి తీసుకొని, డిసిసి అధ్యక్షుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరిని విడనాడాలి



### అక్టోబర్ 18న బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

### సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసుదన్

**టైమ్స్ ఆఫ్ వార్త - మరిపెడ**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నదని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బీసీ రిజర్వేషన్ బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ, మరోవైపు అక్టోబర్ 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగనున్న రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇస్తూ నాటకం ఆడుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వాని దేనని మధుసూదన్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేపు (అక్టోబర్ 18) జరిగే బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుతున్న బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, యువజన-విద్యార్థి సంఘాలు, ప్రజా సంస్థలు, మేధావులు అందరూ ఐక్యంగా పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ఘన సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఉద్యోగుల సమావేశంలో శాఖ పరమైన ఉద్యోగుల పలు సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసినందుకు మంచిర్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు కందుకూరి సురేష్ బాబు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్నం మల్లయ్య, జిల్లా యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్, నీటి పారుదల శాఖ ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు వారికి తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, నీటిపారుదల శాఖ,మిగిలిన శాఖ పరమైన ఉద్యోగుల సమస్యలను మంచిర్యాల టిఎన్జీవో దృష్టికి తీసుకు వస్తే కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేని, జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు సహకారంతో సమస్యల పరిష్కారముకై ఎల్లప్పుడూ కృషి చేస్తామని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉద్యోగులు రోశయ్య, సంపత్ ,సారిక లు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

### బీసీల ఐక్యతను చాటుదాం

**టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి/భిక్కనూర్**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్ద పోతన్న గారి రాము పటేల్ తెలంగాణ రాష్ట్రంలో 42% శాతం బిసి రిజర్వేషర్లను లను రక్షించుకోవడమే ద్యేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీన తెలంగాణ బంద్ కు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరఫున పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్ద పోతన్న గారి రాము అన్నారు. ప్రతి ఒక బీసీలకు సంఘాలు వివిధ రాష్ట్ర రాజకీయ పార్టీలు బందు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పైన హైకోర్టు స్టే విధించడం ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకోవడం బీసీలకు అత్యంత బాధాకరమైన విషయమని తెలిపారు. కోర్టులో నిలబడని జీవో తీసుకువచ్చి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద పోతన్న గారి రాము అన్నారు.





## సివిల్ విభాగంలో మార్చిన పని వేళలను రద్దు చేయాలి

### పాత పద్ధతిలోనే పనివేళలను కొనసాగించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి యాజమాన్యం ఏరియా సివిల్ కాంట్రాక్ట్ కార్మికుల మార్చిన పని వేళలను రద్దుచేసి, యధావిధిగా పాత పద్ధతిలోనే పని వేళలు కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పని వేళల మార్పునకు నిరసనగా శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ, విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏరియాలో పనిచేస్తున్న సివిల్ కాంటాక్ట్ కార్మికులకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు చేయాల్సిన పని వేళలను అధికారులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మార్చారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మందమర్రి సివిల్ సెక్షన్ లో కార్మికులు ఉదయం 7 గంటల నుండి 3 గంటల వరకు పనులు నిర్వహించేవారు అని,కానీ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు మార్చడమంటే కార్మికులను శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురి చేయడమే అవుతుందన్నారు. దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. పని వేళల మార్పుతో కార్మికుల వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వాటికి దూరం కావల్సి వస్తుందన్నారు. కార్మికుల హక్కులకు తూట్లు పొడిచే విధంగా అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. కార్మికులు మానసికంగా, ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి పని వేళల మార్పుపై పునరాలోచన చేయాలని కోరారు. లేనియెడల కార్మికులందరినీ ఐక్యం చేసి ఆందోళన ,పోరాటాలకు సైతం సిద్ధమైతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సివిల్ పిట్ కమిటీ కార్యదర్శి ఏ వెంకటేష్, ఉపాధ్యక్షులు జె సతీష్, ఈ శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు బి సదానందం, ఎం శ్రీనివాస్, నాయకులు శివకుమార్, ఎం తిరుపతి, రాజన్న, సందీప్,

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏఈ కాంసాని లతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగ తిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామం లో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందు గా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

బీసీ రిజర్వేషన్ల కొరకు శనివారం నిర్వహిస్తున్న బంద్ కు జిల్లా ట్రస్మా సంపూర్ణ మద్దతు ఇస్తుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ట్రస్మా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కొరకు జరుగుతున్న ఉద్యమంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ జేఏసీ ఉద్యమ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించే బంద్ లో ప్రైవేటు విద్యాసంస్థలు పాల్గొని, బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ రెడ్డ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగేళ్ల ఉపేందర్, ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (18-10-2025)_times of varha main (13-2).qxd 10/18/2025 7:21 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సొంతింటి కలను నెరవేర్చి గొప్పలు చెప్పుకోండి

## ఎస్సిఈయు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
జాతీయ సంఘాలు ఒప్పందం చేసుకున్న పిఎల్ఆర్ బోనస్ ను ఇవ్వడాన్ని తమ గొప్పగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం సరైనది కాదని, అవసరమైతే సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చి తమ గొప్పగా ప్రభుత్వం చెప్పాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని కాసిపేట 1 గనిలోని కార్మికులను కలుసుకొని, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగరాజు గోపాల్ మాట్లాడుతూ, గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలను మాట్లాడే వేదికైన స్ట్రక్చర్ఊ సమావేశాలను బహిష్కరించడంతో పలు సమస్యలు పేరుకుపోయాయని, అందువలనే నేడు మెడికల్ బోర్డు జరగడంలేదని, చివరకు మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు సైతం ఉద్యోగం ఇవ్వకుండా కుటుంబాల కార్మిక కుటుంబాలను ఆర్థికంగా నష్టం చేస్తుంటే గెలిచిన యూనియన్ లు పట్టించుకోకుండా ఓడిన సంఘాల వినతి పత్రాలు ఇచ్చుకుంటూ పోవడం పదేపదే సానుకూలత వ్యక్తం చేశారంటూ చెప్పడం వలన కార్మికులు యూనియన్ పట్ల అసంతృప్తితో ఉన్నారన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రధాన డిమాండ్లైన సొంతింటి కల, పెర్క్ పై ఐటి మాఫీ మారుపేరు లాంటి సమస్యలను పరిష్కరించకపోవడం వల్లనే టీబీజీకేఎస్ యూనియన్ ఓడిపోయిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తమ వంతు బాధ్యతగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, పోరాటాలకు పిలుపునిచ్చి పెద్దన్న పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, సమయానికి రావాల్సిన గరం కోట్లు ఇప్పటికీ ఇవ్వలేదని, నాణ్యమైన డ్రిల్ రాడ్లు బిట్లు యాజమాన్యం సరఫరా చేయకుండా గెలిచిన సంఘాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చివరకు చేస్తున్న కొన్ని



డిసిగ్నేషన్లకు పదోన్నతులు ఇవ్వడం లేదని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నామని చెప్తున్నా యాజమాన్యం చివరకు గనులకు వచ్చే రోడ్డును సైతం సరిగ్గా వేయించలేని స్థితిలో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి శ్రీధర్, ఆర్గనైజర్ అమీర్, ప్రశాంత్,నవీన్ గని కార్మికులు పాల్గొన్నారు.

### సమయ వేళల మార్పుపై నిరసన

ఏరియాలోని సివిల్ విభాగంలో సమయ వేళలు మార్చినందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కేవలం ఒక్కరోజు ముందుగా చెప్పి, ఈ విధంగా సమయం మార్చడం సరైనది కాదని తెలిపారు. పాత పద్ధతి ప్రకారం సమయాన్ని కొనసాగించాలని కోరారు. గెలిచిన సంఘాల వైఖరి వల్లనే ఈ విధంగా పని వేళలు మార్చారని ఆరోపించారు.

# పలువురు ఆత్మీయుల కుటుంబాలను పరామర్శించిన పోచారం భాస్కర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోచారం భాస్కర్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని పలువురు ఆత్మీయుల కుటుంబాలను పట్టణ ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించారు. పాత బాన్సువాడకు చెందిన, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా పనిచేస్తున్న దొనకంటి ప్రవీణ్ మాతృమూర్తి దొనకంటి గంగవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను భాస్కర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. తదుపరి పాత బాన్సువాడ వాసి వీరా రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన ఖయ్యూం ఇటీవల ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో ఆయనను పరామర్శించి ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

# బిసి బంద్‌కు ఆర్పిఐ (ఏ) సంపూర్ణ మద్దతు

## ఆర్పిఐ(ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్తవాలె) సంపూర్ణ మద్దతును తెలుపుతుందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికి జనాభా లెక్కలతో పాటు కులగణన సర్వే ఏర్పాటు చేసిందని, దాని ఆధారంగానే బీసీలకు రావలసిన రిజర్వేషన్ శాతాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు కలిసి వారి ఉనికిని చాటుకోవడం కోసమే బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బీసీ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయురాలు వినూత్న ఆలోచన మీరాబాయి వేషధారణ లో బోధన

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తుంగతుర్తి మండలం వెలుగుపల్లి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు కర్పూరపు నివేదిత,పదవ తరగతిలో మీరాబాయి రచించిన 'భక్తి పధ్' పాఠాన్ని పిల్లలకు బోధించడానికి మీరాభాయ్ వేషాధారణలో తరగతి గదికి వచ్చారు. బోధనలను ఆసక్తికరంగా మార్చేందుకు ఆమె ఈ వినూత్న పద్ధతిని అవలంబించారు. మొదట్లో విద్యార్థులు ఆమెను గుర్తించలేకపోయారు. బోధన ఒక కళ అని గ్రామస్తులు అన్నారు. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పాఠం లోని పాత్రల్లో పరకాలప్రవేశం చేస్తారు. అలా బోధించడాన్ని గ్రామ వాసులు చూసి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం గర్వంగా ఉందని ఆ ఉపాధ్యాయురాలికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండరిపూర్ పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం..

## పలికిన అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం సోమేశ్వరం సోమలింగాల ఆలయం నుండి కిష్టాపూర్ రాములు మహారాజ్ ఆధ్వర్యంలో 25వ కార్తీక వారి పాదయాత్ర పండరిపూర్ వరకు కొనసాగుతున్న పాదయాత్ర శుక్రవారం మధ్యాహ్నం బాన్సువాడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయముకు ఆహ్వానించినాము .వారి యాత్ర బృందం మా రాజులను నాందేవ్ గురువుకి. నాగారం సాయిలు మారాజు కి. చిన్ చెల్లి రెడ్డి స్వామి కి. ఆలయం తరఫున సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా పాదయాత్ర చేస్తున్న భక్తులందరికీ పండ్ల సేవ చేయడం జరిగింది. ఇట్టి మహత్తర కార్యక్రమంలో గురు వినయ్ కుమార్ గురుస్వామి. లక్ష్మీనారాయణ గురుస్వామి . మొగులయ్య గురుస్వామి . అశోక్ రావు గురుస్వామి. కోనారెడ్డి ఎస్పై స్వామి. గణేష్ స్వామి ఈరోజు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వారి పాదయాత్రను ఉద్దేశించి గురుస్వామి మాట్లాడడం జరిగింది. పాదయాత్ర విశిష్టత, పాదయాత్ర కష్టాలు, పాదయాత్ర సుఖాలు, పాదయాత్ర ద్వారా ధర్మం నిలబడుతుందని పాదయాత్ర చేసేవాళ్లు అదృష్టవంతులని వారిని కొనియాడడం జరిగింది.

# తెలంగాణ బంద్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు

## కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడస్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లను అమ్మలు చేయాలని డిమాండ్ను ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 42% రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించిందని సామాజిక న్యాయం పోరాటం మద్దతుగా బందులో పాల్గొంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ జిల్లా నాయకులకు, నియోజకవర్గ ఇన్చార్జిలు,మండల అధ్యక్షులు కు ఉద్యమా నమస్కారాలు తెలియజేస్తూ మద్దతు ప్రకటించాలని తెలియజేయడం జరిగింది.



# దళిత నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతురాజు వెంకన్న)**
తుంగతుర్తి మండల కేంద్రంలో నివాసముంటున్న ఎస్సీ (పాత)కాలనీకి చెందిన మా తమ్ముడు చింతకుంట్ల వెంకన్న కొన్ని రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం అందించడం కోసం హైదరాబాద్ పట్టణంలో ఉన్నటువంటి నిమ్స్ హాస్పటల్లో ఎల్ ఓ సి ద్వారా మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. ఈరోజు హైదరాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో వారిని కలవగా వారు సానుకూలంగా స్పందించి పార్టీలకతీతంగా ఎల్ ఓ సి మంజూరు చేసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మనసున్న మహారాజు తుంగతుర్తిని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ప్రధాత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సమేల్ కు మా కుటుంబం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదములు.మా అన్న గారి ఆరోగ్య విషయంలో ఆ కుటుంబానికి తోడుగా ఉండి ఆర్థిక విషయంలో మాకు అండగా ఉన్న మా కాలనీ వాసులందరికీ ఆర్థిక విషయంలో మీ దాతృత్వాన్ని చాటుకున్నందుకు మరియు మీరు చేసిన ప్రయత్నాలు అన్నిటికి పేరుపేరునా అందరికీ మా నిండు వందనాలని తెలియజేశారు.నిమ్స్ లో అడ్మిషన్ దగ్గర నుండి డిశ్చార్చ్ అయ్యేవరకు అనుక్షణం ఫోన్ ద్వార నిమ్స్ ఉన్నతాదికారులకు ఫాలోఆప్ చేస్తూ మా తమ్ముడి ఆరోగ్య పరిస్థితి ని వాకబు చేస్తూ ..మాకు ధైర్యాన్నిచ్చిన పేదల పెన్నిధి సామెల్ అన్న కు వారి కుమారులు తుంగతుర్తి భవిష్యత్ ఆశాకిరణం సేవే మార్గమని ముందుకు సాగుతున్న యువకిరణం మందుల సూర్యకిరణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు సూర్య అన్న నీ మంచితనానికి ప్రేమ కు వందనాలు .. 20 వేలు 30 వేల సీఎం రిలీఫ్ ఫాండ్ ఇవ్వాలంటేనే పార్టీ కండువా కప్పుకోవాలనే ఈ రోజుల్లో రూ.250000/- రెండున్నర లక్ష ల రూపాయలు ఇప్పించి కేవలం పేదలకు సహాయపడాలనే నీ తపన కు మేము సలాం చేస్తున్నాం సూర్య అన్న, ఎల్ ఓ సి విషయంలో ఎమ్మెల్యే దగ్గరుండి ఎల్ ఓసి ఇప్పించినందుకు పాల్వాయి నాగేష్ కు ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# తగిలేపల్లి భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంతగిలేపల్లి గ్రామ నివాసి భాస్కర్ కుమారుడు ఆనంద్ స్వరూప్ అకాల మరణం పట్ల బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్, బాజిరెడ్డి గోవర్ధన్ , ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపీటీసీ ల ఫోరం మాజీ అధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్ రావు, బారాస పార్టీ కార్యకర్తలు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేసినారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు శాంతి, సహనాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తు, ఆనంద్ స్వరూప్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాం అని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి..



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న**



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో వెలుగుపల్లి, సింగారం తండా, కేశపురం, తుంగతుర్తి, దేవుని గుట్ట తండా,వెంపటి, గొట్టిపర్తి, మంచ్య తండా, బండ రామారం, రామన్నగూడెం తండా, పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసి రైతులతో అవగాహన సదస్సు ద్వారా తుంగతుర్తి మండల ఏపిఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ దయానంద్ పలువురు అధికారులతో ప్రతి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్ర మహిళా సంఘాలతో పాటు రైతు సేవ సహకార సంఘం ద్వారా రైతు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మండలంలోని 14 గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు ప్రారంభించడం జరిగింది.ప్రతి రైతు మీ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు సీరియల్ ఈ రోజు నాడు ధాన్యం పోశాడు ఆ తదుపరి ఆరబోసుకొని మాచరు వచ్చేముందు సీరియల్ ప్రకారంగా కాంటాలు వేయించాలని రైతులను ఎలాంటి ఇబ్బందులు చేయకుండా ఐకెపి కేంద్ర సభ్యులు కొనుగోలుదారులు ఎప్పటికప్పుడు రైతులతో సంప్రదిస్తూ వారికి ఎలాంటి తేడాలు ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు ధాన్యం రాశులు ఎన్ని వచ్చాయి రైతుల పేర్లను నమోదు చేస్తూ ఆ తదుపరి ధాన్యం ఆరబోసిన తర్వాత కాంటాలను వేయడానికి మ్యాచరు వచ్చిన రైతుల పేర్లను నమోదు చేసి సీరియల్ ప్రకారంగా కాంటాలు వేసినట్లయితే ఎలాంటి గొడవలకు తావు లేకుండా సామరస్యంగా రైతుల ధాన్యాలను కాంటాలు వేయాలని సంఘ సభ్యులకు సూచించారు. వాటికి తోడు అగ్రికల్చర్ అధికారులు ఏవోలు కూడా వచ్చిన తర్వాత ఐకెపి సభ్యులకు సీరియల్ ప్రకారంగా రాసి ఇచ్చినట్లయితే ఏ రోజు కాంటాలు ఆరోజు రైతులకు కాంటాలు అయిన తర్వాత వారి స్లిప్పులను వారికి ఇచ్చి మిల్లులో వద్ద దిగుమతులను సరిగా చూసుకొని ధాన్యం మిల్లుకు వెళ్లిన తర్వాత కోతలను విధించకుండా రైతులతో సహకరిస్తూ ఇబ్బందులు లేకుండా ఐకెపి ధాన్యం కొనుగోలు చేస్తున్న సభ్యులు రైతులు సామరస్యంగా మిల్లర్లతో ఏదైనా పేచీలు పడిన వాటికి వాటిని ఏపిఎం మండల తాసిల్దారులు ఆర్డిఓ కలెక్టర్ల ద్వారా ధాన్యం పేజీలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని వారు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలు గ్రామాల ఐకెపి సెంటర్ సంఘాలు మహిళా సంఘాలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు,పలు గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

## వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్ల శ్రీధర్ అన్నారు. పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో శుక్రవారం బీసీ జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిర్వహించే బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

### రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..

రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. రెడ్డి వర్గానికి చెందిన ఓ వ్యక్తి బీసీ రిజర్వేషన్లపై కోర్టులో కేసు వేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 9 శాతం ఉన్న ఉన్నత వర్గాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు బీసీలు వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని శ్రీధర్ అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘంజిల్లాఉపాధ్యక్షుడు వనం గంగాధర్, వారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు, అచ్చుకట్ల జీవన్, బాలకృష్ణ, లింగం, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌కు రూ. 50 వేల ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మోపాల్ మండలంలోని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాదులోని దూస లక్ష్మణ్ విద్యా ఆశయం "స్వచ్ఛంద సేవా సంస్థ వారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా రూపాయలు 50,000/- ఆర్థిక సహకారాన్ని అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ తెలిపారు. ఆ సంస్థ వారు పంపించిన యాభైవేల రూపాయలు చెక్ ను పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల.. ప్రధానోపాధ్యాయులకు అందజేసారు. సిర్పూర్ ఉన్నత పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న వివిధ విద్యా అభివృద్ధి పనులను గమనించి, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గెలుచుకున్న బహుమతులను గుర్తించి, వారి ప్రతిభా పాటవాలను మరింత ప్రోత్సహించేలా ఈ విద్యానిధిని అందించినట్లు సంస్థ ప్రతినిధులు దూస దాసు, ఆరుగొండ దయానంద్ తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు చొరవతో వారి ద్వారా ఈ పాఠశాల అవసరాలను గుర్తించి ఈ నిధిని అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సొమ్మును పాఠశాల అభివృద్ధిలో భాగంగా, మొదటి అంతస్తులో ఇనుప కంచె, ఇనుప ద్వారం ఏర్పాటు చేయడానికి వినియోగిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. దీని ద్వారా పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద తీరుతుందని, పై అంతస్తులో ఉన్న గదులను విద్యార్థులు నిర్భయంగా ఉపయోగించుకొని



కంప్యూటర్ క్లాసులు వినియోగించుకోగలుగుతారని వారు తెలిపారు. ఇంత మంచి అవకాశాన్ని తమ పాఠశాలకు అందించిన సంస్థ వారికి, ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తక వ్యవహరించి ఇంత పెద్ద విద్యా నిధిని పాఠశాల కొరకు తీసుకొచ్చిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావును ప్రత్యేకంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ బాషా, డాక్టర్ శ్రీనివాస్ హజారే, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేకరీ వద్ద అర్ధరాత్రి ప్రమాదం ఇద్దరు గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని సాత్ పూల్ వద్ద గల స్ప్రింగ్ బేకరీ ముందు గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. అతివేగంగా నడుపుకుంటూ వస్తున్న కారు బేకరీ ముందు నిలబడ్డ ఇద్దరు వ్యక్తులను గుద్దటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. బేకరీ ముందు పార్కు చేసి ఉన్న మూడు బైకులను గుద్దటంతో అవి ధ్వంసం అయ్యాయి.గాయపడిన ఆకాశ్ భార్య శ్వేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు.




## బీసీ ఉద్యమకారుల బంద్‌కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి, రామకృష్ణ**



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్ రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరసిస్తూ జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాల ఐక్యంగా అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి ,రామకృష్ణ పత్రిక ప్రకటన తెలపడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు .ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది ఉద్యోగాలలో విద్యలో రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది దానికి సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని వారు అన్నారు. ఈ సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగిందని అయితే దీనికి సంపూర్ణ సామాజిక న్యాయం జరగడం లేదన్నారు అయితే ఎస్సీ, ఎస్టీ బీసీ ,మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనుకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి .దానికి ఆయా జనాభా ప్రాతిపాదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉద్యోగాలు విద్య రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి అని ఆయన అన్నారు 42% శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను సిపిఐ ,ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా క్రియాశీలకంగా బలపరుస్తున్నామని .ఆయన తెలిపారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏ ప్రకాష్ ,జి సురేష్ ,నారాయణ ,రాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## బందుకు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు

**తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




తెలంగాణ బందుకు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు తెలుపుతా ఉంది కాబట్టి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాలలు మరియు కళాశాలలో సంపూర్ణంగా బందుకు పిలుపునివ్వడం జరుగుతోంది . ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ ,మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఏదైతే 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకై బీసీ సంఘాలు తలపెట్టినటువంటి ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించగలరు అలాగే పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు ఈ బందుకు సంపూర్ణంగా మద్దతు తెలుపు తూ ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలలో బంద్ పెట్టాలని టీజీవిపి విద్యార్థి పరిషత్ కోరుకోవడం జరుగుతాఉంది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బిక్కనూర్,మండల ప్రెసిడెంట్ భరత్ రాజ్ ,ధనుష్ ,రాహుల్ ,అఖిల్ అబాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ ఐక్య సంఘం ఆధ్వర్యంలో 18న, తల పెట్టిన బిసి బంద్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని బీసీ సంఘం ప్రతినిధులు బండి రాములు అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ దృష్టిలో ఉంచుకొని ఈ బంద్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగల రవీందర్, ఉప్పర్ సాయిలు ఉన్నారు



## బీసీ బందుకు బారాస సంపూర్ణ మద్దతు..

**మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్..**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్స్ వాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రం లో ఏర్పాటు చేసినబీసీ బంధు పిలుపు కు మద్దతుగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ .రేపు జరగబోయే బీసీ బంధు పిలుపు లో బారాస శ్రేణులు అందరు పాల్గొనాలని, రేపు సీసీడీ లో జరగబోయే కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు ఎన్నిక మీటింగ్ రద్దు చేసుకోవాలి అని లేకపోతే బీసీ శ్రేణులు అందరూ వచ్చి అడ్డుకుంటామని ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీ ల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో కోటగిరి మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్ రావు ,చందూర్ సొసైటీ మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు, తెల్ల రవి, గంగప్ప,కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, ఆనంద్, మధు, లక్ష్మన్, శ్రీనివాస్, బంజ గంగారాం, సకలీన్, అసీఫ్,సురేష్ తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా షేక్ జుబేర్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:





బాన్సువాడ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ బారాస నియోజకవర్గం నాయకులు షేక్ జుబేర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు బాన్సువాడలో బారాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి ప్రజలకు అన్న ప్రసాదం వితరణ చేశారు అంతకుముందు బారసా నియోజకవర్గం కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే,బారాసబాన్సువాడనియోజకవర్గ ఇన్చార్జ్, బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకం చేశారు. షేక్ జుబేర్ అభిమానులు, బారాస కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, చిన్ననాటి మిత్రులు, తెలంగాణ వాదులు, అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వాదములు అందించారు. ఈ కార్యక్రమంలో బారాసా నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తోపాటు బారాస నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఆధునిక నరకాసుర దహనం.. జంక్ ఫుడ్ పై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

దీపావళి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ముందస్తు దీపావళివేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంలో చిన్నపిల్లల ఆరోగ్యానికి ముప్పుగా మారిన జంక్ ఫుడ్‌లను ఆధునిక నరకాసురుడిగా ప్రతీకాత్మకంగా చూపించారు. జంక్ ఫుడ్ నరకాసురుని బొమ్మ దహనం కార్యక్రమాన్నివిద్యార్థులఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా జంక్ ఫుడ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై పిల్లల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపాల్ లావణ్య నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌభాగ్య, వీణ, సునీత, సుష్మా, రేఖ, మౌనిక, గౌతమి, సవిత తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి పత్రిక కార్యాలయం పై దాడులకు నిరసనగా ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:


ఆంధ్రప్రదేశ్‌లోని 'సాక్షి' పత్రిక కార్యాలయాలపై జరిగిన దాడులను నిరసిస్తూ శుక్రవారం బాన్సువాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోజర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. బాన్సువాడ ప్రెస్క్లబ్,ప్రజాసంఘాలఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో పత్రికా స్వేచ్ఛను ప్రభుత్వం అణచివేయాలని చూస్తోందని, వాస్తవాలు వెలుగులోకి తీసుకువస్తున్న 'సాక్షి' పత్రిక గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందన్నారు.'సాక్షి' ఎడిటర్‌తో పాటు జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా రంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిది

**తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విద్యా రంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిదని తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ అన్నారు. నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా విద్యారంగ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని, 2004 నుంచి 2014 వరకు గల కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ విశ్వవిద్యాలయం మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి విద్యారంగం పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకుందని, మరోసారి 2023 లో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల వంటివి ఏర్పాటు చేయడమే కాకుండా ఎంతో ప్రతిష్టాత్మకమైన వ్యవసాయ కళాశాలను జిల్లాకు మంజూరు చేసి జిల్లాలో విద్యారంగా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జిల్లా విద్య రంగానికి ఊతం అందిందని ఆయన అన్నారు. జిల్లా విద్యా రంగానికి వ్యవసాయ కళాశాల మకుటం లాంటిదని, వ్యవసాయ కళాశాలను జిల్లాకు మంజూరు చేయించడంలో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించారని, పిసిసి పగ్గాలు చేపట్టినప్పటి నుంచి జిల్లాపై మహేష్ కుమార్ గౌడ్ తనదైన మార్క్ తో నిజామాబాద్ జిల్లాలో



అభివృద్ధికి తోడ్పడుతున్నారని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఇప్పుడు జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత జిల్లాగా పేరుపొందిన నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ కళాశాల వల్ల ఇక్కడ అనేక పరిశోధనలు జరిగి వ్యవసాయ రంగంలో నూతన విప్లవానికి నాంది పలుకుతుందని భవిష్యత్తులో వ్యవసాయ కళాశాల ద్వారా కొత్త వంగడాలు సృష్టించాలని, అనేకమంది వ్యవసాయ శాస్త్రజ్ఞులు తయారు కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దత్తు, సతీశ్, రమేష్, మీరన్ అలీ, అయూబ్, విశాల్ జగన్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-10-2025)_times of varha main (13-2).qxd 10/18/2025 7:21 AM Page 8



# మెదక్ పట్టణంలో పెట్రోల్ బంకులు తనిఖీ

**జిల్లాలోని పెట్రోల్‌బంకులలో మౌలిక వసతులు కల్పించాలి.**

**వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు.**

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పెట్రోల్ బంకుల్లో వసతులు తదితర వివరాలపై ఆయన శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఉన్న యజ్ఞయ్య భారత్ పెట్రోలియం బంకును అదనపు పౌర సరఫరాల అధికారి నిసార్, అధికారి నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులో ఉన్న స్టాకు, పెట్రోల్, డీజిల్ వివరాలను పరిశీలించారు. అలాగే పెట్రోల్ బంకులో యూపీఐ సేవలు అందుబాటులో లేకపోవడంతో వెంటనే వినియోగదారుల సౌకర్యార్థం యూపీఐ, స్వైప్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అక్కడ ఉన్న మేనేజర్, సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ విషయంలో అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయనున్నట్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేస్తామని ఈ విషయంలో పెట్రోల్ బంకుల యాజమాన్యాలు వెంటనే అన్ని బంకులలో మౌలిక వసతులు కల్పించాలని నిత్యానందం తెలిపారు. వినియోగదారుల నుంచి పెట్రోల్, డీజిల్ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించడంతో పాటు వారితో మర్యాదగా ప్రవర్తించాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ అధికారి నిసార్, అధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేని మొరం తరలింపు..

**బోధన్ ఏసీపీ మెరుపు దాడులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం జాన్కంపేట్ మీదుగా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాలుగు మొరం టిప్పర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిప్పర్లకు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేవని అధికారులు ధృవీకరించారు. వెంటనే వాటిపై కేసు నమోదు చేసి, టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ,అనుమతులు లేకుండా ఎవరైనా మొరం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ రవాణాపై తమ నిఘా కొనసాగుతుందని,ఎటువంటి అక్రమ మైనింగ్ కార్యకలాపాలను సహించేది లేదని స్పష్టం చేశారు.అయితే, జాన్కంపేట గ్రామ శివారులో మొరం తవ్వకాలకు నామమాత్రపు అనుమతులతో వందలాది టిప్పర్లలో పెద్ద ఎత్తున మొరం తరలిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనికి రెవెన్యూ అధికారులు అడ్డుచెప్పడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సెలవు రోజుల్లో సైతం మొరం తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొన్నారు.మరోవైపు, వందల సంఖ్యలో మొరం టిప్పర్ల రవాణా కారణంగా రోడ్లు సైతం పాడవుతు న్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ మొరం తవ్వకాలు, రవాణాను అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ లో దామరంచ తోట భాగ్య రేఖ కుమార్తె వివాహానికి శుక్రవారం నాడు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్ , ప్రకాష్, రవీందర్ సెట్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు . పాఠశాల పరిస్థితిని సమీక్షించిన అనంతరం కలెక్టర్ స్వయంగా 10 వ తరగతి విద్యార్థులకు సోలార్ సిస్టంపై పాఠం బోధించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులతో చర్చ జరిపి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పాఠశాలలు విద్యాగణనకు కేంద్ర బిందువులు. ఒక చిన్న మార్పు పిల్లల జీవితాలను మారుస్తుంది. అందుకే తరచూ పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమవడం అవసరం" అని తెలిపారు.అలాగే, ఈ పాఠశాల నుండి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఐఎస్ఆర్ ఓ, సందర్శనకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినులను కలెక్టర్ అభినందించి, నోట్ బుక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.పాఠశాల యొక్క స్థితిగతుల పైన అలాగే మధ్యాహ్న భోజన పథకం పై ఆరా తీసి మెను ప్రకారం పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు,ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో, రాజ్ కిరణ్ రెడ్డి ,ఎం.ఈ.ఓ గంగారెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులున్నారు.

# రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు యుఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర బంద్ కు యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం పూర్తి మద్దతు తెలియజేస్తుందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన వెనుకబడిన తరగతులు (బీసీలు) ఈరోజు మెజారిటీగా ఉన్నప్పటికీ 42 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని అన్నారు. అలాగే హైకోర్టు కూడా బీసీ లకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని పరిగణలోకి తీసుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిపే రకంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీసీ లకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి రేపు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బందుకు యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తెలియజేస్తూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలన్నీ కూడా ఈ బందుకు సహకరించి స్వచ్ఛందంగా విద్యాసంస్థలు బంద్ పాటించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిద్ధల నాగరాజు, నగర కార్యదర్శి పోషమైన మహేష్, నగర నాయకులు వేణు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్‌కు పిడిఎస్‌యు పిలుపు


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం జరిగే రాష్ట్ర బందును జయప్రదం చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజాంబాద్ నగరంలో సుభాష్ నగర్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ఎవరి జనాభా ప్రకారం వారు రిజర్వేషన్లను అనుభవించాలని రాజ్యాంగంలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9 ని హైకోర్టు కొట్టి వేసిందనీ, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చి న్యాయబద్ధత చేకూర్చేల చర్యలు తీసుకోవాలని, బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ కు పి డి ఎస్ యూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, అసెంబ్లీలో తీర్మానానికి మద్దతులిచ్చాయి. కానీ కేంద్రంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్స్ అమలు చేయించడం కోసం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ ను రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం కల్పించాలనీ, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా, రాష్ట్ర గవర్నర్ కానీ, కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోవటం లేదని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ, ప్రజా సంఘాలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జరిగే రాష్ట్ర బంద్ లో పాల్గొనాలని కోరారు. రాజకీయ లబ్ధికోసం, కుట్రలు కుతంత్రాలు మాని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేటట్లు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు, రాజకీయ, విద్యా, ఉద్యోగ, రంగాలలలో కూడా 42 % బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బందుకు ప్రైవేట్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు సాయి కిరణ్, ప్రసాద్, ప్రసాద్, శివ ప్రసాద్, విశ్వ వినయ్, సందీప్, మణికంఠ, చరణ్ తేజ్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన వృద్ధుడి కుటుంబం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కంటెడి గంగాధర్ (60)అనే వృద్ధుడు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు.తమ తండ్రి కంటెడి గంగాధర్ నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.ఈ విషయాన్ని వారు ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు, బోధన్ లయన్స్ క్లబ్ ఆస్పత్రి వైద్యులను పిలిపించారు.శుక్రవారం వృద్ధుని నివాసానికి చేరుకున్న వైద్యులు, గంగాధర్ నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులు మాట్లాడుతూ,తమ తండ్రి నేత్రాలతో మరొకరికి చూపు కల్పించి వారి జీవితంలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతోనే ఈ నేత్రదానం చేయడం జరిగిందని తెలిపారు.కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. గంగాధర్ మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.


# బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌తో తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో బీసీ సంఘాలు నేడు తలపెట్టిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది.రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ నేపథ్యంలో, బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పులిశ్రీనివాస్ రావు ఎడపల్లి మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నేడు ఉదయం 9 గంటలకు జరగనున్న ఈ బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టిన ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పులిశ్రీనివాస్ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నారాయణ స్కూల్ ఈ-కిడ్స్ విద్యార్థుల ఫైర్ స్టేషన్ విద్యా సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నారాయణ స్కూల్, తన విద్యార్థులకు అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించే ప్రయత్నంలో, ఈ-కిడ్స్ విద్యార్థుల కోసం ఫైర్ స్టేషన్ సందర్శనను నిర్వహించింది. ఈ సందర్శనకు ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్ చందన, ఈ - కిడ్స్ జెడ్ సి ఓ కల్పన, రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ తిరుమల నాయకత్వం వహించారు. అగ్నిమాపక భద్రత, నివారణ చర్యల గురించి పిల్లలలో అవగాహన కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. విద్యార్థులను అగ్నిమాపక కేంద్రం పర్యటనకు తీసుకెళ్లారు. అక్కడ అగ్నిమాపక శాఖ ఉపయోగించే వివిధ పరికరాలు, వాహనాల గురించి వారికి వివరించారు. అగ్నిమాపక భద్రత, ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది పాత్ర గురించి తెలుసుకోవడానికి ఈ సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. విద్యార్థులు ఉత్సాహంగా, సందర్శన అంతటా నిమగ్నమై, ప్రశ్నలు అడిగి అనుభవం నుంచి నేర్చుకున్నారు. విద్యార్థులకు విద్యను అందించడంలో, అగ్నిమాపక భద్రత గురించి అవగాహన కల్పించడంలో అగ్నిమాపక శాఖ చేసిన కృషికి పాఠశాల అధికారులు తమ ప్రశంసలను వ్యక్తం చేశారు.

# తల్లిదండ్రులు,వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎడపల్లి మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో ముఖ్యంగా తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం 2007 గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. బోధన్ డివిజన్ అధ్యక్షులు మురహరి, ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.రాజలింగం వక్తలుగా పాల్గొని విద్యార్థులకు కీలక విషయాలను వివరించారు. వక్తలు మాట్లాడుతూ,సమాజంలో తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల పిల్లలు కలిగి ఉండాల్సిన బాధ్యత గురించి, అలాగే వారి సంరక్షణకు సంబంధించి 2007లో రూపొందించిన ప్రభుత్వ చట్టం గురించి వివరంగా తెలియజేశారు.పెద్దల పట్ల చూపాల్సిన గౌరవం,మర్యాద గురించి వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. వృద్ధులకు తరచుగా ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే మార్గాలపై చర్చించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు,కుటుంబంలోని వృద్ధులను ఎలా చూసుకోవాలి, వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి అనే అంశాలను వక్తలు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పెద్దల పట్ల గౌరవం, వారి సంరక్షణపై మరింత అవగాహన పెరిగిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, ఉపాధ్యాయ బృందం సభ్యులు బి.శివనాగమణి, కె.శివరాజం, కె.సాయరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

## దర్వాజా ఎత్తే కార్యక్రమంలో ఎంపీడీవో

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



గాంధీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెనుగొండ అరుణ ప్రసాదు ఇంటికి దర్వాజా ఎత్తే కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీడీవో శ్రీనివాస రావు , గ్రామ సెక్రెటరీ రవి ప్రసాద్, మాజీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోర్సు వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి రాము, గోగుల శ్రీను మిలటరీ రిటైర్డ్ సైనికులు గునిగంటి వీరస్వామి, రామ్మూర్తి చారి ,బూరుగడ్డ త్రివేందర్, పంచాయతీ కార్మికులు, లబ్ధిదారులు తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనానికి శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ భవనం కొరకు రూ.20 లక్షల నిధులతో మంజూరైన పంచాయతీ భవనానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ శాఖ ఏ ఈ రఘు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్,రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు, నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,సిపిఎం గ్రామ కార్యదర్శి బండి నరేష్,గంధం వెంకటరత్నం, గంట నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోబిసి బిల్లు రిజర్వేషన్ 42% శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము, సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, గడ్డం కోటేశ్వరావు, రౌతు అప్పారావు,గడ్డం రమణ, నక్కన బోయిన శాంతారావు, లింగం కోటి, మడుపల్లి కిరణ్ బాబు, కిలారి కిరణ్, జల్లేపల్లి పుల్లయ్య గారు లింగం ప్రభాకర్ గారు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ని కలిసిన లక్ష్మణ్.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లో ఆయన నివాసంలో నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రజాపాలనలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ,ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలలో వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలపై చర్చించారు.

## మండలంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు కోమట్ల గూడెం గ్రామంలో లక్ష్మారెడ్డి పరామర్శించటం జరిగింది .పొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు వెంకటేశ్వరరావు మనములు పంచ కట్టుడు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకటరామయ్య ,గురజాల హనుమంతరావు, వంకాయలపాటి వెంకన్న లచ్చయ్య, పొనుగోటి రత్నాకర్ రావు , స్వామినేని అప్పారావు, గడ్డం శ్రీనివాసరావు ,చాట్ల భగవాన్, పాపిని రంగారావు, వేముల నర్సయ్య ,టిఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత డి డబ్ల్యు ఓ సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో డి డబ్ల్యు ఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ ఆరోగ్యం పై తల్లి, బిడ్డలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు.ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు.తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు అధికారి హేమా భార్గవి, సిడిపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్దతు

**మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

బిసి రిజర్వేషన్లు కోసం ఈ నెల 18 జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్‌కు,ఎం. ఆర్. పి. ఎస్ టీ ఎస్. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస మాదిగ తెలిపారు,ఆయన మాట్లాడుతూ, ఎస్ సి వర్గీకరణ ఉద్యమంలో బీసీ సంఘాలు వెన్నంటు ఉండి మద్దత్తు ఇచ్చిన సందర్భంగా మనమంతా ఎం ఆర్ పి ఎస్ నాయకులు బీసీ సంఘాల నాయకులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 78 ఏండ్ల నుండి బీసీ లకు అన్యాయం జరిగిందని నేటికీ బీసీ బిల్లు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు తక్షణమే రాజ్యాంగ సవరణ చేసి బీసీ బిల్లును 9 షెడ్యూల్ లోచేర్చాలని డిమాండ్ చేశారు మెదక్ జిల్లా అడ్వకేట్ బీసీ సంఘం నాయకులు పరుశురాం గౌడ్,రాజాగౌడ్, హరీష్ గౌడ్,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మురళి స్వామి ముదిరాజ్ నాయకులు స్వామి కనకదుర్గయ సత్యం మల్లేశం నాయకులు నర్సింలు దేవయ్య విజయ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## మండల స్థాయి ఆటల పోటీలకు షైన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక..

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ అన్సర్ పాషా**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి క్రీడా(వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో) సీనియర్స్ అండ్ జూనియర్స్ కేటగిరీ పోటీలలో షైన్ హై స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచి మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు..ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులతో పాటు ఎంపిక అయిన పిల్లలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత జరిగే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకి పాఠశాల పి.ఇ.టి వి.రాజశేఖర్ కి అభినందనలు తెలిపారు.

## మామిళ్ళ రాములమ్మకు తెదేపా నాయకులు ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, మామిళ్ళ నరసింహారావు మాతృమూర్తి మామిళ్ళ రాములమ్మ (91 )శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. రాములమ్మకు ఏడుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు.రాములమ్మ మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మైనేన్ రవికుమార్ తో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ తెదేపా నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలురా మండలం మంధర్నా నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ లను ఒక ఆటో ను శుక్రవారం బోధన్ తహసీల్దార్ విట్టల్ చెక్కిక్యాంప్ వద్ద పట్టుకున్నారు.ట్రాక్టర్ లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా కట్టడి విషయంలో సాలురా మండల అధికారులు, ఎందుకు విఫలం అవుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## శత జయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాల ముగింపు సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు శుక్రవారం చాట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన చింతకాని మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ శతజయంతి ఉత్సవాలు ముగింపు సమావేశం ఖమ్మం జిల్లాలో జరగటం చాలా అదృష్టం అన్నారు. ఈ సభకు దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు వస్తున్నారని ఈ సభ కు ఊరువాడ తరలిరావాలన్నారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని సభకు వచ్చే విధంగా ఉత్తేజపరచాలన్నారు. కవాతు దళాలను రైతులను మహిళలను రెడ్ షర్ట్ వాలంటీర్లను సభకు చింతకాని మండలం నుంచి భారీగా తరలించాలన్నారు. పార్టీవందేళ్ళ పండగను ప్రతి ఇంటి పండుగగా భావించే విధంగా గ్రామాల్లో వాల్ రైటింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు చింతకాని మండలం నుంచి ఐదు వేల మందికి తగ్గకుండా తరలి వచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు .ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ,కూచిపూడి రవి, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు,మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మార్గం శ్రీను అబ్బూరి మహేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపవాస ప్రార్థనలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలోని ఆర్.సి.యం చర్చి ఫాదర్ రెవ. ఫా. శౌరి ఆధ్వర్యంలో.. ఉపవాస కూడికను భక్తిశ్రద్ధలతో... నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ సువార్తికులు రెవ.ఫా.క్రీస్తు రాజు.వారు ప్రసంగిస్తూ... మనలో ఉన్న చెడును తీసేసి మంచి మార్గాన్ని ఏసుక్రీస్తు ఎలా చేశారో మనం కూడా అలా చేయాలని తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా.. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో.... రెవ. ఫా. అమృతయ్య,రెవ. ఫా. మ్యారియో అన్ని గ్రామాల పంతులు గార్లు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

స్థానిక చింతకాని మండలం MRO కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి పై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమం MRPS చింతకాని మండల అధ్యక్షులు చిర్ర ఉపెందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా MRPS ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాదిగ గారు హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి గారు బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి గారు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనిఅన్నారు ... ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్ మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం MROకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. MSP మండల అధ్యక్షులు కట్ట వెంకటేశ్వర్లు( ఎరుకల) ఎంఎస్పి సీనియర్ నాయకులు జగ్జీవన్ రావ్ , శెట్టి పోగు నాగరాజు , ఎమ్మార్పిఎస్ నాయకులు గుండ్ల రాంబాబు , హరికృష్ణ , రాజేష్



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నకు విశేష స్పందన..

### ముఖ్యఅతిథిగా కేజీఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్..




**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ, సర్దార్ పటేల్ నగర్ లో 114 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిం ది. ముఖ్యఅతిథిగా కేజీఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమ కుమార్, ఈ మెడికల్ క్యాంప్ ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మందలపు సాయి బాబు చౌదరి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని, ఎంతోమందికి సహాయం చేస్తూ, అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో నిమగ్న మై ఉన్నారని, కరోనా సమయం లో కూడా ఎంతోమందికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం సేవలను అందించారని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి రాబోయే రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని, వారికీ ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ క్యాంపు లో సుమారుగా 500 మంది హాజరు కాగా, 300మంది స్త్రీ, పురుషులు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది. స్క్రీనింగ్చేసుకున్న వారి లో ఇద్దరికి బ్రస్ట్ కాన్సర్ గా, ఒకరికి లంగ్స్ కాన్సర్ గా నిర్ధారణ కాగా, సుమారు 10 మంది కి కాన్సర్ లక్షణాలు ఉన్నాయని, ప్రాథమిక పరీక్షల కోసం వెంటనే వారిని బసవతారకం కాన్సర్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.ఇలాంటి గొప్ప ఉచిత హెల్త్ క్యాంప్ ని ర్పాటు చేసిన సాయి బాబు చౌదరిని పలువురు అభినందించారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, రాఘవేంద్రరావు, ఎస్ ఆర్ మోటార్స్ శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వసంత సునీల్, అన్నే బాబ్జి, చావా శ్రీనివాస్, కాజా నవీన్, నైన్ యాడ్స్ లక్ష్మణ్, గంగాధర్, రేఖా రాజు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ అరవింద్, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ రేణుక, డాక్టర్ బిందు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## లొంగిపోయిన ఆశన్న...

**ములుగు, అక్టోబర్ 17, టైమ్స్ అఫ్ వార్త :**

మావోయిస్టు అగ్ర నేత కేంద్ర కమిటీ సభ్యులు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న ఎట్టకేలకు పోలీసుల ఎదుట శుక్రవారం లొంగిపోయారు. చతిస్గడ్ ముఖ్యమంత్రి జిష్ణుదేవ సాహ ముందు సుమారు 208 మంది వివిధ కేడర్లకు చెందిన నక్సలైట్లతో కలిసి ఆశన్న లొంగిపోవడం జరిగింది. గత కొద్ది నెలలుగా కేంద్ర ప్రభుత్వ%శీ% అణిచివేతలో భాగంగా కగార్ ఆపరేషన్ లో వందల సంఖ్యలో నక్సల్స్ ఎన్కౌంటర్లో అసువులు బాశారు. ఈ నేపథ్యంలో మల్లోజుల వేణుగోపాల్ సైతం లొంగిపోవడంతో ఆశన్న కూడా చతిస్గడ్ ప్రభుత్వం ముందు ఆయుధాలతో సహా లొంగుబాట పట్టారు.

# స్థానిక ఎన్నికల పోటీకి ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత...

### ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్



**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఉన్న ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న శుభసందర్భముగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై మరియు మంత్రి దనసరి సీతక్క పై ములుగు జిల్లా కార్మికశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అనేక మంది ఆశావహులకు మార్గం సుగమమైందని కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పాత నిబంధన వల్ల చాలా మంది అర్హత ఉన్న యువ నాయకులు పోటీకి దూరమయ్యేవారని, ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోవడంతో గ్రామీణ స్థాయిలో క్రియాశీలకంగా ఉండే యువతకు, సీనియర్ నాయకులకు అనుభవజ్ఞులకు, ఎన్నో రోజుల నుండి పార్టీకి సేవ చేస్తున్న వారికి రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లభించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తిని, యువత భాగస్వామ్యాన్ని పెంచుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి కృతజ్ఞతలు తెలిపారు.

# భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు.వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలి

### మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి.

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.**



బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపుతో జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌తో కలిసి మద్దతుగా మాజీ డిప్యూటీ స్పీకర్ ,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం . పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు "బాకీ కార్డు" చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ మరోమారు ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునీతా గోపీనాథ్ ను గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గం లోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందు తాయని అన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీ తా గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు బీమారి. కిషోర్ , సోహెల్ ,నాయకులు ప్రభు రెడ్డి జుబేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**

మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం డైట్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరీస్ (ఎఫ్ఎల్ఎన్) అమలులో ఆయా మండలాల ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ అమలులో భాగంగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంచి గుణాత్మక విద్యా బోధన ద్వారా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు పోతుందని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల సామర్థ్యాలు పెంపు దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, విరిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టిష్టంగా అమలు చేసి విద్యార్థులందరు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత విధంగా కృషిచేయాలని,ఎంఈఓలు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాలలను సందర్శించి నప్పుడు ఒక పాఠశాలలో సుమారు 35 నిమిషాల సమయం కేటాయించాలన్నారు.ఈ కార్య కమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,, అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారులు పాల్గొన్నారు

# 18న జరిగే బిసి బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

### బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి.




**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

రాజకీయ విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ప్రతినిధులు ఈనెల 18న పాటిస్తున్న బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని టిఆర్ఎస్ ములుగు నియోజ కవర్గం ఇన్చార్జి బడే నాగజ్యోతి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆశాస్త్రీయ విధానాలతో, రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్స్లు ,జీవోలు, బిల్లులు తీసుకు రావడం అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుంది. కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం,అధికారం కోసం ఉపయోగించుకుంటున్నవి

నేడు బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఈ రెండు పార్టీలు అడ్డుపడుతున్నవి. బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమె ంటులో చట్టాలు చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధులు నిన్నటి రోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి ఈనెల 18న జరిగే బందుకు మద్దతు తెలియజేయాలని కోరిన సందర్భంగా రాష్ట్ర పార్టీ బీసీల రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందని నాగజ్యోతి పేర్కొన్నారు.

## మిల్లర్ దాతృత్వం

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**



గత మూడు సంవత్సరాలు గా వైష్ణవి మిల్లు యజమాని కొమురవెల్లి వైష్ణవి హరినాథ్ నల్లగుంట గ్రామంలో మరణించిన కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం ను గ్రామం లో వారి వంతు సహకారం చేయడం జరుగుతుంది.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగినట్టే

### మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్యమాదిగ ఆవేదన




**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

అణగారిన వర్గాల హక్కుల గొంతుక పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు....భారతదేశ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై నిందితుడిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి/ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగు- మండలా ల ఇన్చార్జ్ కల్లేపల్లి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య అతిథులు మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్యమాదిగ మాట్లాడుతూ.. భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గావాయి ై దాడి చేసిన నిందితుడిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తక్షణమే కఠినంగా శిక్షించాలని, ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి వెనుక ఉన్నటువంటి అరాచక శక్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వెంటనే వాటిని కట్టడి చేయకపోతే శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలకు రాజ్యాంగంలోని సూత్రాలు తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఉ పాధ్యక్షులు మరాటీ రవీందర్ మాదిగ మాదిగ. ఎం ఎస్ పిజిల్లా నాయకులు, రో%శీ%టాల బిక్షపతి మాదిగ. బలుగురి భద్రయ్య మాదిగ. ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు మండల కన్వీనర్ కస్తూరి ప్రశాంత్ నాయకపోడ్, జగన్నాథం సాంబయ్య జొన్న సుధాకర్ మాదిగ మామిడి రాజపోషక్క తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
18-10-2025



# ఫామ్ హౌస్ రిసార్ట్ నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలి

## మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి**

రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గ ఫామ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులతో శుక్రవారం మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందడంతో ఫార్మ్ హౌస్, రిసార్ట్ లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఫామ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులు తప్పనిసరిగా అవసరమైన పార్టీలకు కచ్చితంగా అనుమతులు తీసుకొని ఫంక్షన్లు ఏర్పాటు చేసుకోవాలి. ఫామ్ హౌస్, రిసార్ట్ లలో మొత్తం కనిపించేలా సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చెయ్యాలి. ఏదైనా పోలీస్ అనుమతులు కావాలంటే ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలి. పోలీసులు ఫామ్ హౌస్, రిసార్ట్ లను పరిశీలించినప్పుడు సహకరించాలన్నారు. కుటుంబ అవసరాల కోసం ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకునే వాళ్ళు కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈవెంట్లు, పార్టీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా, డ్రగ్, ముజ్రా లాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వహకులదే అన్నారు. వాహన దారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాళ్ళ, ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు, సిఐలు ఇబ్రహీంపట్నం మహేందర్ రెడ్డి, ఆధిబట్ల రవి కుమార్, యాచారం నందీశ్వర్ రెడ్డి, గ్రీన్ ఫార్మాసిటీ సత్యనారాయణ, మాడుగుల వేణు గోపాల్, ఫామ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన వెంకటేష్ గౌడ్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ లో మూడు కోట్ల పద్దెనిమిది లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను, కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను నాణ్యతప్రమానాలతో చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ప్రహరీ గోడ నిర్మాణం కోసం తవ్వకాలు జరుగుతున్న సమయంలో పగిలిన మంజీరా వాటర్ పైప్ లైన్ ను వెంటనే మరమ్మత్తు చేసి త్రాగు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని జల మండలి అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు, నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జి. రవి, సిహెచ్ భాస్కర్, అగ్రవాసు, బాలస్వామి, పి.మహేష్, ప్రభాకర్, చంద్రయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రిన్సిపాల్ మల్లేశంకు సన్మానం.

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**




ములుగు జిల్లా'లోని "ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం'ని డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా'తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది."సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ, సన్మానం చేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కళాశాల మీది, మన అందరిది కావున కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించడంలో పూర్వ విద్యార్థులు అయినా మీ వంతు సహకారం కావాలని కోరారు.పూర్వ విద్యార్థులు కాసేపు ప్రిన్సిపాల్'తో ఆత్మీయంగా మాట్లాడుతూ, కళాశాల గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యా, వైద్యాన్ని ప్రోత్సాహించాలని, ప్రభుత్వాలు అందించే ఉచిత పథకాలు కావాలి కానీ, ప్రభుత్వ అందించే ఉచిత విద్య, వైద్యం వద్దా అని తెలియజేశారు. కావున ప్రభుత్వ విద్యా, వైద్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యధిక హాజరు శాతం పెంపొందించి, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, కుక్కల నాగరాజు ముదిరాజ్, కోగిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పకు టూరిస్ట్ పోలీసులు

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**




తెలంగాణ పర్యటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక క్షేత్రాలలో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకుల రక్షణ సహాయ కోసం 80 మంది టూరిస్ట్ పోలీసులను నియమించింది. అందులో భాగంగా ములుగు జిల్లాలోని ప్రపంచ పర్యాటక క్షేత్రమైన రామప్ప దేవాలయానికి నలుగురు టూరిస్ట్ పోలీసులు మేడారం సమ్మక్క జాతర జాతరకు ఆరుగురు పోలీసులను మొత్తం జిల్లాకు పదిమంది పోలీసులను నియమించింది. శుక్రవారం రామప్ప దేవాలయానికి నియమించిన నలుగురు టూరిస్ట్ పోలీసులలో ముగ్గురు విధులకు హాజరయ్యారు.

# సాక్షి కార్యాలయాలపై దాడులు నిలిపివేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**




సాక్షి కార్యాలయాలపై ఏపీ ప్రభుత్వం చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించి పత్రిక స్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్టు సంఘాల నాయకులు షఫీ అహ్మద్ , రామిడి కృష్ణారెడ్డి,పిట్టల మధుసూదన్, ప్రజా సంఘాల నాయకుడు ముంజల బిక్షపతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేసారు . పత్రిక హక్కులను కాలరాస్తూ సాక్షి పత్రిక కార్యాలయం పోలీసులచే దాడులు నిర్వహిస్తూ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డికి నోటీసులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న ఏపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు.. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు బేతి సతీష్, బైకని నటరాజ్, గాదం దేవేందర్, దూడబోయిన రాకేష్, సుంకరి సంపత్, జలిగపు శ్రీనివాస్, గంద్రకోట విష్ణు, బోయినిపల్లి శ్రీధర్ రావు, గజ్జి రాజేష్, గట్టు ప్రశాంత్, పోలోజు రామ్మూర్తి, చుంచు రమేష్, తిరుమలరెడ్డి, సంజీవ, మహేందర్, ఆనంద్, రాజు, శంకర్, భాస్కర్, వెంకన్న, రవిరామన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల లో మా వాటా తేల్చండి..

## ఎం బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోగికార్ సుధాకర్..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బి సి ల కు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లలో మైనారిటీ వెనకబడిన కులాల వాటా తేల్చలని మైనారిటీ వెనకబడిన కులాల (ఎం బి సి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గురై, రిజర్వేషన్ ఫలితాలు అందుకోలేని స్థితిలో మైనారిటీ వెనకబడిన కులాలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చెయ్యాలని చూస్తున్న 42శాతం రిజర్వేషన్లలో ఎంబిసిల జనాభా నిష్పతి ప్రకారం, మేమెంతో-మాకంత వాటా కేటాయించాలి అని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎం బి సి సంక్షేమ సంఘం (ఎంబీసీ) అధ్యక్షులు గోగికార్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బి సి రిజర్వేషన్ ల లో పార్టీ పరంగా మా ఎం బి సి ల కు ఎంత శాతం కేటాయిస్తారో స్పష్టం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎం బి సి నేతలు కోరారు. బి సి లలో కొన్ని కులాలు(నాలుగు/ఐదు) మాత్రమే రిజర్వేషన్ ఫలితాలు అందుకుని కొంత మెరుగైన స్థితి లో ఉన్నాయని, అత్యధిక జనాభా కలిగిన, అత్యల్ప కులాల మైన మా ఎంబిసి లు ఆర్థిక,సామాజిక రాజకీయ రంగాలలో అణిచివేతకు, నిర్లక్ష్యానికి, నిరాదరణ కు గురై ఉన్న నేపథ్యంలో జనాభా నిష్పత్తి ప్రకారం మేమెంతో మాకంత వాటాలి అనే ఈ డిమాండ్ పట్ల మీ వైఖరి తెలియచేయాలని తెలంగాణా సిగనిఫికెన్స్ అధికార, ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ ల అంశాన్ని తొమ్మిదివ షెడ్యూల్ లో చేర్చి చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.18 వ తేదీ జరిగే బంద్ కు తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోహన్ బైరాగి, రాచకొండ రమేష్, ఎం బీసీ కులాల ప్రతినిధులు వెంకటాచారి, గురుచరణ్, సత్యం వంశరాజ్, సోమాచారీ, చింత స్వామి, పాపని నాగరాజు,నిమ్మల వీరన్న, సురేష్ సబ్బే, నగేష్, సుమిత్రాబాయి, జీజె రాజా, తదితరులు పాల్గొన్నారు...

# వాసన్ ఐ కేర్ ఎఎస్టీ హాస్పిటల్ వారి దీపావళి కానుక..

## ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలి, గాయాలు కాదు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




దీపావళి పండుగ సందర్భంగా 15 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు పటాసులు కాల్చిన సమయంలో అయ్యే కంటి గాయాలకు ఉచితంగా వైద్యం అందించనున్నట్లు కేపిహెచ్ బి లోని వాసన్ ఐ కేర్ ఏఎస్జి హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 15వ తారీకు నుండి 24వ తారీఖు వరకు 15 సంవత్సరాలలోపు పిల్లలకు పటాసులు కాల్చే సమయంలో కంటి ప్రమాదాలు జరిగితే, తీసుకోవాల్సిన జాగ్రత్త లు వివరించారు. ఈ ఉచిత వైద్య సేవలు, తెలంగాణలోని అన్ని వాసన్ ఐ కేర్ లలో ఉచిత వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు, రోగుల నుండి కేవలం ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవలకే డబ్బు వసూలు చేస్తారు. మిగతా వైద్య సేవలు ఉచితం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలియ జేశారు. పటాసులు నాసిరకం కాకుండా బ్రాండెడ్ పటాస్ లనే వాడాలని, పటాసులు కాల్చే సమయంలో కళ్ళజోళ్ళ ధరించాలని. పటాసులు కాల్చే సమయంలో కనీసం ఐదు ఆరు మీటర్ల దూరంలో ఉండాలని. పటాకులు పేల్చిన తర్వాత తప్పకుండా చేతులు కడుక్కోవాలి అన్నారు. అలాగే కంటికి గాయం అయితే కళ్ళను రుద్దకుండా కడుక్కోవాలని. కంట్లో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయిన వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. అత్యవసరమైతే సహాయం కొరకు 18005712222 టోల్ ఫ్రీ కి కాల్ చేయాలని వారు తెలియజేశారు.

# బీసీ సంఘాల జేపీసీ బందుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు..

## ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రేపు 18వ తారీకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమం కూకట్ పల్లి , శేలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో రాష్ట్ర సభ్యులు జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ నియోజకవర్గ జనసేన కార్యకర్తలు బంద్ లో పాల్గొని బీసీ సంఘాల కి మద్దతు ఇవ్వాలని సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ఇప్ప రాకేష్, కెవి శివరాం , జనసేన నాయకులు కొల్ల శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని మద్దతు తెలుపడం జరిగింది..

# బీసి బంద్‌కు సంపూర్ణ మద్దతు

## ఏమ్మెల్యే కృష్ణారావు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన ప్రజలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు నిర్ణయానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, బిసి సంఘాల ఐక్య వేదిక(జేఏసి) బంద్ పిలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణలో శనివారం, 18/10/2025 నాడు నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ కూకట్ పల్లి ప్రాంతంలోని ప్రజలు కూడా మద్దతు తెలుపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ అభ్యున్నతికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని, సంక్షేమ పథకాలు కూడా అందించిందని గుర్తు చేశారు. వెనుకబాటుకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు కృషి చేయాలని కోరారు. రిజర్వేషన్ల కల్పన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశ దిశా లేని తొందరపాటు నిర్ణయాలు తీసుకొని ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రిజర్వేషన్లను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పై సమిష్టిగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిఆర్ ఎస్ శ్రేణులు శనివారం నిర్వహించే బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు..

# తొర్రూర్ అంగన్వాడీలో ఘనంగా పౌష్టిక ఆహార మహోత్సవ సమావేశం..

## గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న ప్రభుత్వం..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ అంగన్వాడీలో తుర్కయంజాల్ సెక్టార్ సూపర్వైజర్ కే గీత ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార మహోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ,అన్న ప్రాసన్నలు, అక్షరాభ్యాసాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి తుర్కయంజాల్ సెక్టర్ సూపర్వైజర్ గీతా మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలు పౌష్టి ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రభుత్వం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు గుడ్డు ,పాలు, చిన్నపిల్లలకు బాలామృతం రోజుకు ఒక పూట పౌష్టిక పరమైన భోజనం ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మునగనూర్, ఇంజాపూర్ ,బ్రాహ్మణపల్లి, అంగన్వాడీ టీచర్లు, బాలింతలు ,గర్భిణీ స్త్రీలు, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణాలపై బాలానగర్ పోలీసుల పర్యవేక్షణ..

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. సీఐ నర్సింహా రాజు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



దీపావళి పండుగ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న బాణసంచా దుకాణాల (టపాకాయల షాపుల) ఏర్పాట్లను బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ వినోద్ కుమార్‌లతో కలిసి శుక్రవారం క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రధాన రహదారిపై దుకాణాల ఏర్పాటుకు కేటాయించిన ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా స్థానిక పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండా దుకాణాలు నెలకొల్పితే, పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
శనివారం, 18-10-2025


## ఎల్లంకి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

**రామన్నపేట కమిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకలకు బదులుగా 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు దిశగా చర్య చేపడతాం**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



పల్లె నిద్రలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ హనుమంతరావు రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామంలో పల్లె నిద్రలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని ఎల్లంకి గ్రామంలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలన్నిటికీ పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రజలతో హామీ ఇచ్చారు.ఏర్పాటుచేసిన రైతు వేదికలో గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, హనుమంతరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం లో గ్రామస్తులు వాళ్ళ గ్రామములో ఉన్న పలు సమస్యలన్నీటిని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను రాసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు.మా పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ ఊరికి బస్సు సౌకర్యం లేదని గ్రామస్తులు కలెక్టర్ కి తెలిపారు. ఈ గ్రామానికి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చూడడం జరుగుతుందన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి మనోహర్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ బందును విజయవంతం చేయండి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్**

వరంగల్,అక్టోబర్17,టైమ్స్ఆఫ్ వార్త:



తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ కార్యాలయంలో అర్బన్ జిల్లా అధ్యక్షులు భయ్యా స్వామి ముదిరాజ్, అర్బన్ జిల్లా కార్యదర్శి పులి రజనీకాంత్ ల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ముదిరాజ్ హాజరై, మాట్లాడుతూ... రేపు జరగబోయే బీసీ బందును దిగ్విజయం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజులను కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేదాకా మనం అందరం కలిసి కొట్లాడాలని అన్ని రాజకీయ పార్టీలు బంద్ కు సహకరించాలని, రాబోయే రోజులలో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే వరకు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. అదేవిధంగా వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, పౌరసమాజం, పెట్రోల్ బంకులు, ఆటో కార్మికులు, చిరు వ్యాపారులు, ఆర్టీసీ కార్మికులు అందరూ కూడా శాంతియుతంగా పాల్గొని, బందును దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఆర్ఐ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్, వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముదిరాజ్, అర్బన్ కార్యదర్శి పుట్ట మహేందర్, వీర్ల నరేష్, సాదినేని సుధాకర్, బిల్లా శివ అర్బన్ ఉపాధ్యక్షులు, గోనెల అనురాధ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డినీ కలిసిన మాజీ కార్పొరేటర్ బోడ డిన్న

హనుమకొండ,అక్టోబర్17,టైమ్స్ఆఫ్ వార్త:



హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని మాజీ కార్పొరేటర్ బోడ డిన్న శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మెమోంట్ ను అందించారు. అనంతరం డిన్న మాట్లాడుతూ.... ఇటీవల తాను ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారు రాజస్థాన్ లో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. తాను వెళ్లిన వారం రోజుల పర్యటనలో ప్రపంచ వ్యాప్తంగా 195 దేశాల నాయకులు, ప్రజలు పాల్గొని, ఆధ్యాత్మిక, రాజకీయ శిక్షణల గురించి వివరించారు. అక్కడ బ్రహ్మకుమారిస్ లను, ఎన్నో దేశాల ముఖ్యమంత్రి, మంత్రి, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల వారిని కలవడం జరిగిందన్నారు. మెడిటేషన్ తో వారు చేపట్టిన రాజకీయ శిక్షణ ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. వివిధ దేశాల నుండి వచ్చిన ఆధ్యాత్మిక నాయకులను కలిసి, వారి అనుభవాలను తెలుసుకున్నాను. రాజకీయరంగంలో ఉన్న ప్రతి పొలిటికల్ లీడర్ ప్రజా జీవితంలో ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి వారి జీవితంలో మెడిటేషన్ ను దినచర్య చేసుకోవడం వలన సమస్యలన్నిటికీ సులువైన మార్గం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమార్ వేల్పుల రమేష్, సమీర్ పాల్గొన్నారు.

## గ్రామస్థాయి కార్యకర్త రాష్ట్ర స్థాయి నాయకులుగా

# ఎదగాలన్నదే రాహుల్ ఆకాంక్ష

- కాంగ్రెస్‌లో కార్యకర్తలు నాయకుడిని చేస్తారు
- గ్రామస్థాయి కార్యకర్తల నుండిలిజిల్లాస్థాయి కార్యకర్తల అభిష్టానమేరకే డిసిసి ఎంపిక?
- భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉండేందుకే నూతన నాయకత్వాన్ని సిద్ధం చేస్తుంది.
- నేటి రాజకీయాలలో ఎవరు శాశ్వతం కాదు..
- ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఉండొచ్చు రేపు ఉండకపోవచ్చు
- పార్టీ ప్రతిష్టత కోసం కృషి చేసే నాయకులే పార్టీకి అవసరం.
- కాంగ్రెస్ పార్టీ జన అభియాన్ ఏఐసిసి పర్యవేక్షకులు,ఒడిస్సా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శరత్ రౌత్ పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో సమూలంగా మార్పులు తీసుకొచ్చేందుకు పార్లమెంట్ ప్రత్యక్ష నాయకులు, రాహుల్ గాంధీ నాది పలక బోనున్నారని ఎసి సి పర్యవేక్షకులు ఒరిస్సా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శరత్ రౌత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ నాయకులు, మహిళ, సేవాదళ్ నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసేందుకు తెలంగాణ జిల్లాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఎన్నుకునేందుకు ఎఐసిసి అబ్జర్వర్లను ఏమిచ్చిందని శరత్ రౌత్ వెల్లడించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4,000 కిలోమీటర్ల భారత్ జోడో, చారిత్రాత్మక పాదయాత్ర నిర్వహించి అన్ని వర్గాల ప్రజలతో కనెక్ట్ అయ్యారని, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారని.అదేవిధంగా మణిపూర్ నుండి బొంబాయి వరకు పాదయాత్ర చేపట్టి భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను రాహుల్ గాంధీ చాటినట్లు, ఎఐ సిసి అబ్జర్వర్ శరత్ రౌత్ వెల్లడించారు. నేటి రాజకీయాలలో,కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడు శాశ్వతం కాదని మరుసటి రోజు పార్టీ వీడి వెళ్ళిపోవచ్చు, అందుకోసం శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి నిర్ణయాత్మక శక్తిగా తీర్చిదిద్దేందుకు, నూతన యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని శరత్ రౌత్ వివరించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసే నూతన యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐసిసి భావిస్తుందని తెలిపారు. గ్రామ, బ్లాక్, మండల, జిల్లాస్థాయి సీనియర్ జూనియర్, నాయకులు కార్యకర్తల మనోభావాల కనుగుణంగా నిర్ణయాలు తీసుకునే నాయకుడిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏఐసి సి నియమించేందుకు, పార్టీ నాయకులతో వన్ టు వన్ స్టార్ గోష్టి చర్చలు జరుపడేమే గాక పార్టీ విజిలెన్స్ నివేదికలు,సివిల్ సొసైటీ అభిప్రాయాలు, పాత్రికేయుల అభిప్రాయాలతో పాటు, స్వచ్ఛత సంస్థల కార్యకర్తల అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సేకరించి అధిష్టానానికి నివేదికలు సమర్పించనున్నానని ఆయన అన్నారు. అంతేగాక రాజీవ్ గాంధీ హాయంలో మహిళలకు 33 శాతం మహిళలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, భవిష్యత్తులో మహిళా నాయకత్వాన్ని ప్రతిష్టపరిచేందుకు, నూతన మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిం చేందుకు రాహుల్ గాంధీ ఈ నిర్ణయం తీసుకోవడం తో పార్టీలోసమూల మార్పులకు నాంది పలుకుతుందని శరత్ రౌత్ అభిప్రాయపడ్డారు. గతంలో ఆయా జిల్లాలకు చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు నాయకులు కలిసి కాంగ్రెస్ సంస్కృతి విరుద్ధంగా నాయకుల పేర్లను అధిష్టానానికి పంపేవారని, కానీ ప్రస్తుత తరుణాన, పార్టీ కార్యక్రమాల అమలులో, చురుకుగా పనిచేసే వారిని, అంతేగాక అన్ని వర్గాల నాయకులు ప్రజలు వారి అభిప్రాయం మేరకే నాయకుడి ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి స్థాయి, కేంద్ర మంత్రి స్థాయి, రాష్ట్రాల మాజీ మంత్రులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం కోసం అబ్జర్వర్లుగా ఎంపిక చేశారని తెలిపారు. వారి పర్యవేక్షణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే హానెస్ట్, అందరితో కలిసి పనిచేసే యువ నాయకత్వంన్నీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి నాయకులను ఎన్నుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. తన సూర్యాపేటజిల్లా, యాదాద్రి జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ను ఎన్నుకునేందుకు ప్రతి జిల్లా నుండి ఆరుగురిని ఎంపిక చేసి వారి నివేదికలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అందులో ఓసి బిసి ఎస్సి ఎస్టి ఓబిసి లను కాంగ్రెస్ పార్టీ ముందు తీసుకెళ్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో నూతన వరవడికను శ్రీకారం చుట్టబోతున్నదని తెలిపారు. గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అధిష్టానం మేరకే డిసిసి, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు అబ్జర్వర్లు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో వీటిని పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నాయకులు వారు తీసుకునే నిర్ణయాల మేరకే నియమాలు జరిగేవని, అటువంటి సంస్కృతికి భిన్నంగా, పార్టీ కోసం పని చేసే వారిని ఏఐసిసి గుర్తించబో నున్నదని బీర్ల ఐలయ్య అన్నారు.అబ్జర్వర్లుగా ముఖ్యమంత్రి స్థాయి నాయకులతోపాటు కేంద్ర మాజీ మంత్రులు, రాష్ట్ర మంత్రులు డిసిసి అధ్యక్షుల నియామక కోసం అభిప్రాయ సేకరణ కోసం అబ్జర్వర్లుగా నియమించడం, వారి పర్యవేక్షణలోనే నియామకాలు జరగనున్నాయని ఐలయ్య తెలిపారు. ఈ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు అండె%శీ% సంజీవరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ మట్ట రాగమయి, పీసీసీ పర్యవేక్షకులు శివసేనారెడ్డి, జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ ఆవేస్ చిస్తి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగల్ విండో చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, డైరెక్టర్లు టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పార్టీ అగ్ర నాయకులు, పార్టీ సేవాదళ్ మహిళా నాయకులు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు, జిల్లా యువజన కాంగ్రెస్ సేవా నాయకులు, మైనార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ అనువాద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే బీసీలకు న్యాయం

**బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్**



వర్ధన్నపేట,అక్టోబర్17,టైమ్స్ఆఫ్ వార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న బీసీ బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ పిలుపునిచ్చారు. బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని జడ సతీష్ ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, కోర్టు తీర్పు నిదర్శనమని సతీష్ అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, 42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని సతీష్ వెల్లడించారు. బంద్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ఇవ్వాలని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీల కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసారు. 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌కి విద్యా సంస్థలు, కళాశాలలు, వ్యాపార రంగాలు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు

## కాంగ్రెస్‌ను కాపాడేందుకు ఆస్తులు అమ్ముకున్నా..

**నల్లగొండ :** మంత్రి పదవి దక్కకపో వడ ంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సం చలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకు న్నా నని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుం చి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం




ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం ఐదో రోజుకు చేరుకుంది. రాయపోలు, మందగూడెం గ్రామాల్లో జరుగుతున్న ఈ శిబిరంలో విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. కళాశాల, పాఠశాల ప్రాంగణాల్లో పేరుకుపోయిన రేకులు, చెత్తచెదారం తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. మరుగుదొడ్ల వద్ద పేరుకుపోయిన మురికిని, పెద్ద రేగి చెట్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. అదేవిధంగా పోలీస్ షీ టీమ్ అధికారి ఎల్లమ్మ ఆధ్వర్యంలో విద్యార్థినులకు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై వివరించారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా మార్చడంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేసిన కృషిని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ అభినందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్.అలివేలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎస్. రమేష్, డాక్టర్ రాకేష్ భవాని, గ్రామ మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మాంకాల దాసు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి




టైమ్స్ ఆఫ్ వార్త -హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అనస్థీ షియా వైద్య విద్యార్థి నితిన్ ఆపరే షన్ థియేటర్‌లో విగతజీవిగా పడి ఉన్నారు. నితిన్‌ను గుర్తించిన హాస్పిటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీ సులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828**